HYDERABAD EDITION

★

హైదరాబాదు
మంగళవారం
16-9-1980

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 23
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 165
పుటలు : 6
వెల : 35 పైసలు

ప్రముఖ మాన పత్రిక
భారతి
చదవండి

భారీ వర్షముల నుండి రక్షణకు
'డబుల్ బర్డ్'
బ్రాండ్ టార్పాలిన్లు
తయారుచేయువారు:
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్,
దావణగెరి—577002 ఫోన్స్: 4404, 3689
సమీప ఏజెంట్లను సంప్రదించండి. లేదా కంపెనీని సంప్రదించండి

చెన్నారెడ్డి కేంద్ర మంత్రిత్వం: వారసత్వంపై నేడే నిర్ణయం

పెండేకంటి, అంజయ్యకు అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

కేంద్ర దేశీయాంగశాఖ సదాయమంత్రి శ్రీ పి. వెంకట సుబ్బయ్యగాని, కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్యగాని డాక్టర్ చెన్నారెడ్డి వారసునిగా ఎంపిక కావచ్చు.

ఆంధ్రప్రదేశ్ ఇం. కాం. శాసనసభాపక్షం నూతన నాయకుని విషయంలో రేపే నిర్ణయం జరగగలదని భావిస్తున్నారు. డాక్టర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన వెనువెంటనే ఆయనకు కేంద్ర మంత్రి మండలిలో స్థానం లభించవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ భీష్మనారాయణ్‌సింగ్‌కు డాక్టర్ చెన్నారెడ్డి తమ రాజీనామాలేఖను ప్రతిని ఇదివరకే ఇచ్చారు.

డాక్టర్ చెన్నారెడ్డి సన్నిహితుడు, రాష్ట్ర హోంమంత్రి శ్రీ యం. యం. పాషా నేడు ప్రధానిని కలుసుకుని వెంటనే హైదరాబాద్ తిరిగి వెళ్లారు.

డాక్టర్ చెన్నారెడ్డి నేడే ఢిల్లీ వస్తారని అనుకున్నారు. మంగళవారం ఆయన ఇక్కడికి చేరుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి యిలా వ్రాస్తున్నారు :

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అత్యవసరమైన ప్రభుత్వ కార్యకలాపాలలో నిమగ్నమై వున్నందున, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] శాసనసభాపక్ష సమావేశం తేదీ నిర్ణయం నేడు జరగలేదు.

డాక్టర్ చెన్నారెడ్డికి బదులు కొత్త నాయకుని ఎన్నుకొనేందుకు రాష్ట్ర పార్టీ శాసన సభాపక్ష సమావేశం తేదీని నేడు నిర్ణయిస్తారని ముందు అనుకున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఆంధ్ర క్రమేశ్‌లో పార్టీ వ్యవహారాలపై కేంద్ర పరిశీలకుడు శ్రీ భీష్మనారాయణసింగ్‌ తో చర్చించి ప్రధాని నేడు లేదీ నిర్ణయించవలసి వుంది.

ప్రధాని నేడు శ్రీ భీష్మనారాయణ్‌సింగ్‌ను తమ కార్యాలయానికి పిలిపించి, తనకు అత్యవసరమైన ప్రభుత్వ పనులు వున్నందున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు రేపు చర్చిస్తామని చెప్పారు.

అనంతరం శ్రీ భీష్మనారాయణ్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపక్ష సమావేశం తేదీని శ్రీమతి గాంధి నిర్ణయిస్తే రెండు మూడు రోజుల వ్యవధిలో సమావేశం జరపవచ్చునని అన్నారు పార్టీ అధష్ఠాన వర్గం పరిశీలకుడిగా తాను సమావేశానికి హాజరవుతానని ఆయన తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డి వారసుని విషయంలో అధిష్ఠాన వర్గం ఏ నిర్ణయమూ గైకొనలేదని శ్రీ భీష్మనారాయణ్‌సింగ్ అన్నారు. ముఖ్యమంత్రి పదవి ఈసారి ఆంధ్రప్రాంతం వారికి లభించాలా, తెలంగాణా ప్రాంతం వారికా అనేది గూడా నిర్ణయం కాలేదని ఆయన చెప్పారు.

గత పదేళ్లుగా వరుసగా ముగ్గురు ముఖ్యమంత్రులు (పి. వి. వెంగళరావు, చెన్నారెడ్డి) తెలంగాణా వారైనందున ఈ పర్యాయం ఆంధ్ర ప్రాంతానికి నాయకత్వం లభించాలని ఏలూరు ఆంధ్ర నాయకులు తమతో అన్నారని శ్రీ సింగ్ చెప్పారు. అయితే డాక్టర్ చెన్నారెడ్డి పూర్తికాలం పదవిలో వుండకుండా మధ్యలో దిగిపోతున్నారు కాబట్టి, ఆయన రాజీనామావల్ల ఏర్పడుతున్న ఖాళీని తెలంగాణా వ్యక్తితోనే భర్తీ చేయాలని తెలంగాణా నాయకులు పలువురు చెప్పారని శ్రీ సింగ్ అన్నారు.

కొత్త నాయకుని ఎంపిక సమయంలో ఈ అంశాలన్నీ శ్రీమతి గాంధి దృష్టిలో వుంచుకుంటారని శ్రీ భీష్మనారాయణ్‌సింగ్ చెప్పారు.

ముఖ్యమంత్రి తిరుపతి యాత్ర

హైదరాబాదు, సెప్టెంబరు 15

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి 17 వ తేదీ ఉదయం విమానంలో తిరుపతి బయల్దేరి వెళ్తారు.

ధరలు తగ్గుముఖం పట్టడం కాదు—వస్తువులు కొనేవాళ్ళ సంఖ్య తగ్గుముఖం పట్టింది!

కేంద్ర మంత్రుల శాఖలు మారవు: ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:

కేంద్ర మంత్రుల శాఖలలో మార్పులు ఇప్పుడప్పుడే జరగవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయనే వార్తలపై మీ వ్యాఖ్యానం ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా అవేమీ ఇప్పుడప్పుడే జరగవన్నారు.

కేంద్రమంత్రులు కొందరు ఒకటికి మించి శాఖలను నిర్వహించినంత మాత్రాన పరిపాలనా సామర్థ్యం దెబ్బతింటుందని ప్రధాని భావించడం లేదు. కొందరు ముఖ్యమంత్రులు అనేక శాఖలు నిర్వహిస్తున్నారని, కేంద్ర మంత్రులు కూడా అలా చేయడం తప్పు కాదని అన్నారు.

జాంబియా అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కవుండాకు ఏడ్కోలు చెప్పేందుకు ప్రధాని రాగా, విలేఖరులు ఆమెను కలుసుకున్నారు. యు. పి. ముఖ్యమంత్రి భవిష్యత్తు, కొన్ని పట్టణాలు పరిసరాలలో జరిగిన అల్లర్లు, రాజీవ్ గాంధి మున్నగు అనేక విషయాలపై విలేఖరులడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు.

రాజకీయాలలో ప్రవేశించాలా వద్దా అనే విషయమై నిర్ణయానికి రావలసింది రాజీవ్‌గాంధియేనని ఆమె అన్నారు. పరిస్థితిని తామెలా అంచనా వేసి నిర్ణయాలు తీసుకుంటున్నామో, తమ పిల్లలు కూడా అదే విధంగా చేస్తారని ఆమె అన్నారు. వారికి తామెప్పుడు ఎలాంటి సలహా ఇవ్వలేదన్నారు.

యు. పి. ముఖ్యమంత్రి రాజీనామా గురించి మాట్లాడుతూ, ఆయన లేఖ తమకు రాత్రే అందిందని, దాని మీద తాము నిర్ణయం ఏదీ చేయలేదని ఆమె అన్నారు. బహుశా ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ తమను కలుసుకోవచ్చున్నారు.

ఈ సమయంలో ఎవరు అధికారంలోంచి తప్పుకున్నా సమస్య పరిష్కారం కాకపోగా, అది మరింత జటిలం కావచ్చునని ఆమె అన్నారు. ఇలా అనడాన్ని బట్టి ఆయన రాజీనామా ఆమోదించబడకపోవచ్చునని అనుకుంటున్నారు.

(ప్రశ్న : మీరు మురాదాబాద్‌ను ఎప్పుడు సందర్శిస్తారు ?

శ్రీమతి గాంధి : వెళ్లాలనే అనుకుంటున్నాను. తేదీ ఇంకా నిర్ణయం కాలేదు. అయితే, నేను వెళ్లినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. అలా వెళ్లడంవల్ల మత వైషమ్యాలు పెరిగినా పెరగవచ్చు. ఆ ప్రాంతాన్ని తాము సందర్శించడాన్ని, ఎవరికీ తోచినట్లుగా వారు వ్యాఖ్యానించడం వల్ల ఇది ఇలా జరిగే ప్రమాదం ఉంది.

చెదురుమదురు సంఘటనలు ఇంకా అక్కడ జరుగుతున్నాయి. మొత్తంమీద పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. మొదట జరగాల్సింది అక్కడ శాంతి నెలకొనడం. అక్కడికి తాము వెళ్లకపోవడం అక్కడ కష్టనష్టాలకు గురైన వారిపట్ల తమకు సానుభూతి లేక కాదని ఆమె అన్నారు. వీలయినంత త్వరలో వెళ్లాలనేదే తమ ఉద్దేశమని, తాము ఇంతవరకు మురాదాబాద్‌నో సందర్శించకపోయినా, అది ఇక్కడికి దగ్గరలోనే ఉన్నందున అక్కడి వారు చాలామంది వచ్చి ఇక్కడ తమను కలుసుకుంటూనే ఉన్నారని చెప్పారు.

(ప్రశ్న : మంత్రివర్గంలో శాఖల మార్పులు జరగనున్నాయని వార్తలు వస్తున్నాయి. అదేమైన జరగబోతోందా?

శ్రీమతి గాంధి : వెంటనే ఏమీ జరగబోవడం లేదు. అంతమాత్రాన పరిపాలనా సామర్థ్యం దెబ్బతినదు. పరిపాలనా యంత్రాంగం ఇదివరలో లాగా పని చేయకపోవడం వల్ల సామర్థ్యం దెబ్బతింటోంది. ఒక్కొక్క రంగాన్ని తీసుకుని పరిశీలించాలి. మొత్తంమీద క్రమశిక్షణరాహిత్యం కనిపిస్తోంది. దీనిని వెంటనే అవడం సాధ్యం కాదు.

సరైన చోట సరైన వ్యక్తులను నిలపాలి ఉదాహరణకు ప్రభుత్వరంగంలో కొందరు చేనేజర్లు సరిగా పని చేయడం లేదు. అదంతా నా చేతిలో లేదు. ఆ విషయం చూచేందుకు సంఘాలున్నాయి.

(ప్రశ్న : పోలీసు సేవల నుంచి కొన్ని శక్తులను ఏరి వేస్తామని దేశీయాంగ శాఖామంత్రి శ్రీ జయిల్‌సింగ్ అన్నారు. అందుకు ఏం చేస్తున్నారు?

(ప్రధాని : దానిని ఏరివేత అనడం కన్నా, పునర్వ్యవస్థీకరించడం అంటే బాగుంటుంది.

(రేపటి చూడుడు)

ముఖ్యమంత్రి వితరణ

హైదరాబాదు, సెప్టెంబరు 15 :

అవిద్యార్థిని పేరు కుమారి విజయలక్ష్మి. వూరు ఏలూరు. ఆంధ్రా యూనివర్శిటీలో బి. కాం. ఫస్ట్ క్లాసులో పాస్ అయింది. ఎం. కాం.లో కూడా సీటు దొరికింది. అయితే ఆమె పోస్ట్ గ్రాడ్యుయేట్‌లో చేరలేకపోయింది. కారణం ఏమిటి? . . . ఆమె తండ్రి పెద్దాస్పత్రిలో ఉన్న రోజుల్లో చాలామంది పేద వాళ్లకు తానే ఫీజులు కట్టేవాడు. అలాంటి పెద్దాస్పత్రిలో యిప్పుడు తన కుమార్తెకు ఫీజుకట్టలేని స్థితిలో ఉన్నాడు. ఎందువల్ల నంటే ఆయనకు వస్తున్న పెన్షన్ నెలకు 106 రూపాయలు మాత్రమే. ఏడాదికి 500 రూపాయలు విలువగల కాలేజీ—మెరిట్ స్కాలర్‌షిప్ పైన కుమారి విజయలక్ష్మి జయ ప్రదంగా తన డిగ్రీకోర్సును పూర్తి చేసుకోగలిగింది. ఆమెకు ప్రభుత్వ మెరిట్ స్కాలర్ షిప్ కూడాఉంటే అయినా తమకు మార్గాంతరం దొరకలేదు. తన దుస్థితిని వివరిస్తూ సరాసరి సంబంధిత మంత్రి డా. ఎం. చెన్నారెడ్డికి జాబు వ్రాయడమని సూచించింది ఆమె. ఆమె లేఖలో ఇలా ఉంది : ప్రతివాళ్లూ నన్ను నిరుత్సాహ పరుస్తున్నారు. కానీ నా దారుణ పరిస్థితులు గురించి మీకు జాబు రాయాలని, నా చదువును కొనసాగించేందుకు తద్వారా నాదేశానికి మరింత బాగా సేవ చేసేందుకు మీసహాయాన్ని పొందాలనే నిర్ణయించుకున్నాను. ఆ నిర్ణయం ఫలితమే యీ ఉత్తరం :

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డిగారు వెంటనే జవాబు యిస్తూ "చదువు మానుకోవద్దు కొనసాగించండి" అని సరాలలో జవాబు ఇచ్చారు. ఆవెంటనే అవసరమైన సహాయాన్ని కూడా పంపారు

ఈవిధంగా ముఖ్యమంత్రి వ్యక్తిగత స్థాయిలో జోక్యం కల్పించుకుని సహాయం చేసిన ఫలితంగా కుమారి విజయలక్ష్మి యీవాడు సంతోషంగా తన చదువును కొనసాగించ గలుగుతోంది. ని రా శ, నిస్పృహ ఫలితంగా భగ్నహృదయు కాకుండా సంబంధిత వ్యక్తి సకాలంలో అందించిన సహాయం వల్ల రక్షించబడింది.

పరిష్కారం గురించి తెలియదు: పి. వి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15:

ఆంధ్రప్రదేశ్ రాజకీయ సంక్షోభ పరిష్కారం గురించి తమకు ఏమీ తెలియదని విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సోమవారం సాయంత్రం ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పేర్కొన్నారు.

తమ తల్లి కర్మకు హాజరై కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో మూడు రోజులు వుండి శ్రీ నరసింహారావు సాయంత్రం విమానంలో న్యూఢిల్లీ వెళ్లారు.

కాంగ్రెస్ [ఐ] పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావు కూడా ఇక్కడ నుండి అదే విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] సంక్షోభం పరిష్కారాన్ని అధిష్ఠాన వర్గం చేపట్టిందని శ్రీ గుండూరావు అన్నారు. అంతకంటె వివరాలలోకి వెళ్లడానికి శ్రీ గుండూరావు నిరాకరించారు.

విమానాశ్రయం మంత్రి వర్గీయులు అసమ్మతి వర్గం వారితో కిటకిటలాడిపోయింది. విదేశాంగ మంత్రి శ్రీ నరసింహారావును రాష్ట్ర రాజకీయాలను గురించి విలేఖరులు అడుగగా, మూడు రోజులుగా తమకు ఏమీ తెలియదని అన్నారు. ఏమీ చెప్పకుండా మిమ్ముల్ను నిరుత్సాహపరుస్తున్నందుకు విచారిస్తున్నాను" అని మాత్రం శ్రీ నరసింహారావు అన్నారు.

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ గుండూరావు నేటి సాయంత్రం బీదర్ నుండి హెలికాప్టర్‌లో ఇక్కడకు వచ్చారు. రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి నివాసంలో ఆయన కొంతసేపు గడిపారు.

విమానాశ్రయంలో అత్యంత ప్రముఖుల కోసం వున్న ఒక వైపు గదిలో శ్రీనరసింహారావు, మరోవైపున వున్న గదిలో శ్రీ గుండూరావు అనేక మందిని కలుసుకున్నారు.

శ్రీ గుండూరావు విలేఖరులతో కొంతసేపు మాట్లాడిన పిదప అదే గదిలో ఒక వైపున వున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ జి. రాజారామ్‌తో కొంతసేపు మంతనాలు జరిపారు. పది అడుగుల్లో వారికి అభిముఖంగా డాక్టర్ చెన్నారెడ్డి సుద్దులూరులైన రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య ఆసీన సభ్యులు శాసనమండలి సభ్యులు శ్రీ పి. వి. ఎస్. కె. వీడ్కోలు చెప్పారు.

శ్రీ నరసింహారావు, శ్రీ గుండూరావు ఢిల్లీ చేరిక ఆంధ్రప్రదేశ్ సమస్యను పార్లమెంటరీ బోర్డు చర్చించే అవకాశంవుందని కాంగ్రెస్ [ఐ] వర్గాలవారు చెప్పారు. ధాదాపు 3 నెలలుగా కొనసాగుతున్న రాజకీయ ప్రతిష్టంభన వల్ల, పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ ప్రజల్లో తీవ్ర విమర్శలకు గురి అవుతున్నది.

సమస్య పరిష్కారం సత్వరంగా జరగకపోవడంతో అసమ్మతివర్గంలో అసంతృప్తి నురిలో నెక్కువ అవుతోంది. సమస్య పరిష్కారానికి పెట్టిన ముహూర్తాలన్నీ వమ్ము కావడంతో, ఏమి జరుగుతుందో అన్న సంశయం అందరిలో కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాత్రం ఇవ్వాళ్ల నుండి ఎటువంటి రాజకీయ వివాదంలోకి దిగలేదు. ప్రధానమంత్రి నిర్ణయాన్నికి సమస్యను వదిలి పెట్టినందున ఆయన నిశ్చింతగా వున్నారు.

ఈసారి ఏమైనా అధిష్ఠాన వర్గం ఆంధ్రప్రదేశ్ సమస్యను పరిష్కారం చేయగలదన్న విశ్వాసంతో అసమ్మతి వర్గం వున్నది,

మసీదులో ప్రేలుడు: ఒకని మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 :

(ట్రాన్స్) యమునా ప్రాంతంలోని ఒక చిన్న మసీదులో బాణసంచా ప్రేలుడు సంభవించి ఒక వ్యక్తి మరణించాడు.

పోలీసుల కథనం ప్రకారం ఫుజియాబాద్ జిల్లాకు చెందిన మొహమ్మద్‌యామీన్, యోటిడి నగర్ జిల్లాకు చెందిన షాజద్దీన్ సోమవారం మధ్యాహ్నం మసీదుకు వచ్చారు. యామీన్ ప్రార్థనలు చేయటానికి మసీదులోకి వెళ్ళగా షాజద్దీన్ ఒక టపాకాయ లున్న సంచీత మసీదులో పాటశాలగా వినియోగించబడుతున్న ఒక గదిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అసమయంలో ప్రేలుడు సంభవించింది. ఆవెంటనే పాటశాల కప్పు కూలిపోయింది. షాజద్దీన్ గాయపడ్డాడు. అతన్ని వెంటనే హాస్పిటల్‌కు తీసుకు వెళ్లారు. అక్కడ అతడు మరణించాడు.

ప్రేలుడు సంభవించిన అనంతరం యామీన్ మసీదునుండి పారిపోవటానికి ప్రయత్నించాడు. అయితే మసీదు వెనుకనే కాస్తూరం వుంటున్న ఒక కానిస్టేబుల్ మరి ఇద్దరు కార్మికుల సహాయంతో యామీన్‌ను పట్టుకున్నారు. యామిన వారిని కత్తితో పొడిచి చంపుతానని బెదిరించాడట కానీ ఆతడిని సాదా చేయిగా కత్తితాటి దేదీ కనుపించలేదు.

రామలీలా కమిటీకి శాంతిభద్రతలు పెంచే నిమిత్తం షాజద్దీన్? టపాసుల సంచీని తెచ్చాడని ఆతరువాత యామిన్ పోలీసులకు తెలియ చేశాడు.

(ప్రేలుడు వార్త వినగానే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ గజిన్ మోహన్, పోలీస్ కమిషనర్ శ్రీ పి. ఎస్. భిండర్, ప్రమాద స్థలాన్ని సందర్శించారు. మసీదు ఇమాంతో న్పిక్ మాట్లాడారు. యామిన్ ప్రార్థనకు అనుమతి ఇవ్వనప్పుడు తానూ, మరో వ్యక్తియూ అక్కడే వున్నామనీ, తమకేమీ గాయాలు తగలు లేదనీ ఇమాం అధికార్లకు చెప్పాడు. యామిన్ తనకు తెలుసుననీ, ఆతడు ఫరక్కాబాద్ గ్రామంలో ఇమాంగా వుండేవాడని కూడా (ట్రాన్స్) యమునా మసీదు ఇమాం గవర్నర్‌కు తెలియజేశాడు.

మసీదు మరమ్మత్తులకు సమస్త సహాయం అందచేయగలమని శ్రీ గజిన్ మోహన్ ఇమాంకు హామీ ఇచ్చారు.

దర్యాప్తు నిమిత్తం పోలీసులు పారిశ్రామిక లాబోరేటరీకి చెందిన అంశాలు సేకరించారు.

సమ్మెలు లాకౌట్ల నివారణ: కేంద్ర కార్మిక మంత్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 :

బోనస్సులు, కంపెనీల మూసివేతలు, లాకవుట్లు ఇంకా కొనసాగుతున్న పోటాపోటీని నివారించడం అవసరం లేకుండా అంతర మొందించడానికి సత్వర చర్యలను తీసుకొన వలసి వున్నదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

ఐరాస కార్మిక మంత్రుల స్థాయిలో సమావేశాన్ని ప్రారంభిస్తూ, కార్మిక సమస్యల పరిష్కారంలో రాష్ట్రాలకు కేంద్రం పూర్తి సహకారాన్ని అందించగలదని ఆయన హామీ ఇచ్చారు.

సమ్మెలు గానీ, కంపెనీల మూసివేతగానీ, 30 రోజులకి మించి జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారాన్ని చేసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు.

అనవసరమైన, సమ్మెలు లాకవుట్లు ఎల్లప్పుడు ఉత్పత్తి కుంటుపడితే రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వము చూస్తూ వూరుకోలేవు అన్నారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి గానూ అవసరమైతే కార్మిక చట్టాలకు తగిన సవరణలు చేయడానికి కేంద్రం వెనుకాడబోదని శ్రీఅంజయ్య స్థాయిసంపన్నమైనదిగా మారాలన్నారు.

ఈ స్థాయి సంఘంలో కార్మిక మంత్రులందరూ సభ్యులు.

కార్మిక చట్టాలు పకడ్బందీగా లేనందువల్ల, ఇతర శాసనాలు పాతబడి, పనికిరాకుండా పోయినందువల్లనే కొన్ని సమ్మెలు, మూసివేతలు జరుగుతున్నట్లు కేంద్రకార్మిక మంత్రి చెప్పారు.

కార్మికులు చిన్న చిన్న కోరికలనుసాధించుకోడానికి కూడా ఆందోళనలూ, పోరాటాలు సాగించ వలసి వస్తోందని ఆయన అన్నారు. అనేక పారిశ్రామిక వివాదాలు, ఉద్యోగ పరిస్థితులు గురించి బోనస్‌గురించి తల ఎత్తుతాయని ఆయన అన్నారు.

మనకు అమరికలు వుండరాదు. అభ్యుదయ దృక్పథం అవసరం. మన కార్మిక చట్టాలను నేటి పరిస్థితులకు అనుగుణంగామార్చాలి. కొన్ని సందర్భాలలో తీవ్రమైన మార్పులు చేయాలి అనిఆయనఅన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల జరిపిన కృషివల్ల ఉత్పత్తి పెరుగుదలకు మంచి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని, ఈ పరిస్థితిని ఇలాగే వుంచడానికి ఇంకా పెరుగు పరచడానికి వీలైతే ఇంకా పెరుగు పరచడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

వికలాంగుల నిరుద్యోగ పరిస్థితి పట్ల ప్రధాని వెలిబుచ్చిన ఆందోళన గురించి వినస్తూ, వి, డి, తరగతి ఉద్యోగాల్లో ప్రభుత్వం వికలాంగులకు 3 రిజర్వేషను ఇస్తున్నదని, రాష్ట్రాలు ఇదే పద్ధతి పాటించాలని శ్రీ అంజయ్య విజ్ఞప్తి చేశారు.

ఏవిధ కార్మిక సమస్యలు చర్చించడానికి అక్టోబరు 23, 24 తేదీల్లో జాతీయ కార్మిక మహాసభ జరపాలని, ప్రభుత్వం నిశ్చయించిందని, ప్రధాని ఈ సభను ప్రారంభిస్తారని కార్మిక మంత్రి చెప్పారు.

కార్మిక మంత్రుల స్థాయి సంఘ సమావేశం సోమవారం కూడా సాగుతుంది. గుజరాత్, యు. పి., అస్సాం, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, మేఘాలయ కార్మిక మంత్రులు నేటి సమావేశంలో తమ అభిప్రాయాలు వెల్లడించారు.

ఆరవ పంచవర్ష ప్రణాళికలో పొందుపర్చే కార్మిక విధాన పత్రంలోని వివిధ అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను నేటి సమావేశంలో కార్మికమంత్రులు అమోదించారు.

సుప్రీంకోర్టుకి జవాబు అప్పీలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:

మహాసముండ్ నియోజక వర్గం నుండి లోక్‌సభకు తమ ఎన్నిక చెల్లదని మధ్యప్రదేశ్ హైకోర్టు జబల్‌పూర్ బెంచి ఇచ్చినతీర్పును సవాలుచేస్తూ కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా సుప్రీం కోర్టులో అప్పీలు దాఖలు చేశారు.

తమ ఎన్నికను సాంకేతిక కారణంపై రద్దు చేశారని, అందువల్ల హైకోర్టు తీర్పుపై పూర్తి స్టేను ఇవ్వాలని కూడా శ్రీశుక్లా దరఖాస్తు పెట్టుకున్నారు.

విమాన పతనం

గౌహాతి, సెప్టెంబరు 15 :

వైమానిక దళం విమానం ఒకటి దిగువ అస్సాంలోని గోయల్‌పారా జిల్లా బనుగాన్ సమీపాన కూలిపోయి ఆతరువాత పూర్తిగా దగ్ధమైపోయింది.

విమానంలో ఒక్క వైమానికుడు మాత్రమే వున్నాడు. అతడు ప్రమాదం నుండి విచిత్రంగా తప్పించుకని కొద్ది గాయాలతో బయట పడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో గౌహాతికి పంపారు. పైలెట్ పేరు అమోద్ చాప్రీ.

రాయలసీమ ప్రాంతపు వ్యాపారులకు, వాణిజ్య సంస్థలకు ఒక శుభవార్త!

మీ అభిమాన దిన పత్రిక "ఆంధ్ర పత్రిక" హైదరాబాదు ఎడిషన్‌లో తేది 10-10-1980 నుండి "రాయలసీమ షాపింగ్ గైడ్ కాలం"ను ప్రారంభిస్తున్నాము.

ఇది ప్రతి శుక్రవారం వెలువడుతుంది. ప్రకటన రేటు ఒక సింగిల్ కాలం సెంటీమీటరుకు రు. 3.00 మాత్రమే.

అతి తక్కువ ఖర్చులో మీ వ్యాపారాభివృద్ధికి ఇది అత్యుత్తమమైన మార్గం. మీ ప్రకటనల ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరుతున్నాము.

పూర్తి వివరాలకు:
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజరు,
ఆంధ్రపత్రిక
బషీర్‌బాగ్, హైద్రాబాద్-500029 కి వ్రాయండి.



పోలీసుల చర్య: విద్యార్థుల తల్లిదండ్రులఖండన

ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 15: స్కూల్ ఫీజు చెల్లించని నేరానికి కొందరు విద్యార్థులను హిమాయత్‌నగర్‌లోని సీఫుల్స్ హైస్కూల్ నుండి పోలీసు బలగంతో గత నెలలో పోలీసు స్టేషన్‌కు ఉరేగింపుగా తీసుకు వెళ్ళడాన్ని ఆ పాఠశాల విద్యార్థుల తల్లి తండ్రుల సంఘం తీవ్రంగా ఖండించింది.

సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎస్. కులకర్ణి గురువారం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ సంఘటనకు బాధ్యులైన పాఠశాల యాజమాన్యం, పోలీసు అధికారులను శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యాన్ని ప్రభుత్వం స్వీకరించాలని ఆయన కోరారు.

1979 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల యాజమాన్యం సుమారు రు. 2 లక్షలు విద్యార్థుల నుండి వివిధాల రూపంలోను, మరో లక్ష రూపాయలు స్పెషల్ ఫీజుల ద్వారాను వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాలలో సుమారు 1200 మంది విద్యార్థులు ఉండగా 400 మంది వరకు స్కూల్ ఫీజులు చెల్లించలేదని, అయితే ముగ్గురు మైనుకబడిన తరగతులకు చెందిన వారిలో సుమా 6 నుండి 8 మందిని, మాత్రమే పోలీసులు పోలీసుస్టేషన్‌కు తీసుకు, పోవడం తమకు ఆశ్చర్యం కలిగిస్తోందని ఆయన అన్నారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా ఈ పాఠశాలలో 8, 9, 10 తరగతులకు తెలుగు విద్యాబోధన జరుగుతున్నదిని శ్రీ కులకర్ణి ఆరోపించారు.

శ్రీ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షులుగా శ్రీ టి. ఎ. కె. మీనన్ కార్యదర్శిగా గత నూతన విద్యాసమితి ఆధ్వర్యంలో ఈ పాఠశాల నిర్వహింపబడుతుందని ఆయన చెప్పారు.

గ్రామాలలో పరిశోధనలు: శాస్త్రవేత్తలకు రామ్‌రెడ్డి ఉద్బోధ

గ్రామాలలో పరిశోధనా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకోవాలని కళాశాల, విశ్వవిద్యాలయాలలో సామాజిక శాస్త్రం చదువుతున్న వారి కర్తవ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి. రాంరెడ్డి అన్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా ప్రొ. రాంరెడ్డి తిరిగి నియమించబడిన సందర్భంగా వరంగల్‌లో సామాజికశాస్త్రాల సంస్థ వారు సన్మానించారు.

విశ్వవిద్యాలయ విరాళాల కమీషన్ భారతీయ సామాజిక శాస్త్రాల పరిశోధన మండలి సామాజిక శాస్త్ర పరిశోధనను ప్రోత్సాహిస్తున్నాయని, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయని ఆయన చెప్పారు. సామాజిక శాస్త్ర పరిశోధనకు మంచి భవిష్యత్ కలదన్నారు.

శ్రీ శివలింగప్రసాద్ సమీక్షించారు. కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన

వరంగల్‌లోని పెద్దమ్మగడ్డ హరిజనవాడలో రు. 50 వేల వ్యయంతో నిర్మించనున్న జవహర్‌లాల్ నెహ్రూ కమ్యూనిటీ హాలుకు సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి శంకుస్థాపన చేశారు. ఈ డబ్బును సాంఘిక సంక్షేమ శాఖ సమకూర్చింది.

ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ హరిజనుల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారు సద్వినియోగించుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వంతో యువకులు సహకరించాలన్నారు.

వరంగల్ జిల్లా

గ్రామీణప్రాంతాలలో పరిశోధనాపనిని నిర్వహించే విషయంలో శ్రద్ధతీసుకుంటున్నందుకు కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రొ. రాంరెడ్డి అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలోని కళాశాలల్లో పనిచేస్తున్న సామాజిక శాస్త్రవేత్తలు సామాజిక ఆర్థిక సమస్యలను అధ్యయనం చేసేందుకు ఎక్కువ అవకాశాలకలదన్నారు.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. కోటేశ్వరరావు పథకం అధ్యక్షత వహించారు. సామాజిక శాస్త్రాల సంస్థ వరంగల్ శాఖ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. పి. రెడ్డి స్వాగతం చెప్పారు. సంస్థ చేపట్టిన కార్యక్రమాలను ఉపాధ్యక్షుడు వివరించారు.

బి. ఎ. బి., కామ్ పార్-1 పరీక్షలు

పి. యు. సి. హెచ్. ఎస్. సి. (ఎక్ సి.) ఇంటర్మీడియట్ లేదా సమానమైన పరీక్ష ఏదైనా పాసయినవారికి నవంబరు లేదా డిసెంబరులో బి. ఎ. బి. కామ్ పార్ట్ 1 పరీక్షలు నిర్వహించబడుతాయని కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

అక్టోబరు 15లోగా పరీక్షా ఫీజు, దరఖాస్తు ఫారాలు అందజేయాలని ఆయన తెలిపారు. వరంగల్‌లో ఈ పరీక్షలు నిర్వహించబడుతాయన్నారు.

వరంగల్‌లోని మహాబూబియా ఉన్నతపాఠశాలలో వరంగల్ జిల్లా ఎయిడెడ్ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశమునకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు జూనియర్ లెక్చరర్లు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీచర్స్ గిల్డ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు, స్థానిక ఇస్లామియా ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహ్మమ్మద్ జమీ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశమునకు టీచర్స్ గిల్డ్ కేంద్ర సంఘ నాయకులు శ్రీ బాలచంద్ర డి. పాండే మరియు మహమ్మద్ ఘోసీం లను ఆహ్వానించారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వము బ్యాంకుల ద్వారా జీతాల చెల్లింపు విషయమును ఉపాధ్యాయులు తమ తమ మేనేజిమెంట్లకు యివ్వవలసిన అగ్రిమెంటు బాండ్లలోని అంశములను విపులీకరించుటయే కాక ఈ విషయములో తమ ప్రాతినిధ్యములు ప్రభుత్వ వైఖరిని గూర్చి కూడా శ్రీ దేశపాండే సభ్యులకు వివరించారు. అగ్రిమెంటు బాండ్లలోని అంశాలను వివరిస్తూ ఆయన ప్రతితరగతి ఉద్యోగికి కోడ్ ఆఫ్ కాండక్టు ఉంటుంది కాని అందరికి అది వర్తించేలే అని అన్నారు. కాని ఏతరగతివారైనా రూ. 4—50 వేలచేసే నాన్ జుడిషియల్ అగ్రిమెంటు బాండ్లపై సంతకాలు చేసి తమ తమ మేనేజిమెంట్లకు యివ్వవలే దన్నారు. ప్రభుత్వం ఈ అగ్రిమెంటు బాండ్లను యివ్వమని అనటం ఉపాధ్యాయులను మేనేజిమెంట్లకు కట్టుబానిసలుగా తయారు చేయడం తప్ప మరేమి లేదన్నారు. అయినా మన ఉపాధ్యాయులు ఈ బాండ్లపై సంతకాలు చేసేటంతటి పిరికివాండ్లు కాదన్నారు. ఇదివరకే మేనేజిమెంట్లు ఉపాధ్యాయులను అనేక రకాలుగా బెదిరిస్తూ ఉన్నాయని, ఇక ఈ అగ్రిమెంట్లతో వారు విచ్చలవిడిగా ప్రవర్తించి ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా ఉద్యోగాల నుండి తీసివేయగలరని, మేనేజమెంట్ల స్వప్రయోజనాలకు, వారి వికటాట్టహాసాలకు ఉపాధ్యాయులను బలిచేసే అవకాశాలే ఈ బాండులో చేర్చబడ్డాయని ఆయన అన్నారు. అయినా ఎయిడెడ్ ఉపాధ్యాయులు తాము జన్మతః మేనేజమెంట్లతో పోరాటే పాహాసము కలిగి వున్నారని ఇందుకు ఏమాత్రము వెనుకంజ వేయ కూడదని హెచ్చరించారు. ఇంతకుముందు మనము తీసుకున్న జీతాలను మాత్రమే ప్రభుత్వం చెక్కుద్వారా చెల్లిస్తూ వున్నది. అదివరకు మనకే బాండ్లు వున్నవి. కాబట్టి ప్రభుత్వానికి బాండ్లను పెట్టవలసిన అవసరమేమని ఆయన ప్రశ్నించారు.

సభ్యులంతా ఏకమత్యంతో వ్యవహరించాలని, జిల్లాశాఖ కట్టుబాట్లకు సహకరించాలని కార్యదర్శి శ్రీ భక్తం కోరారు. జిల్లాశాఖ సహాయ కార్యదర్శి శ్రీ టి. శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

వీచి[illegible] కాలనాగు

లాహోర్, సెప్టెంబరు 15: పాకిస్తాన్‌లో పాములు పట్టడంలో అతినేర్పరి అయిన మహ్మద్ సిద్దీ ఇటీవల బాగ్‌సీమా అనే ప్రాంతంలో ఒక విచిత్ర కాలసర్పాన్ని పట్టుకున్నారు. శ్రీ సిద్దీ రకరకాలపాములను పట్టడంలో చాలా ప్రసిద్ధి పొందారు.

కానీ ఈ తడవ ఆయన పట్టుకున్న ఈ కాలనాగు మనిషిపోలికలలో ఉండి చాలా ఆశ్చర్యాన్ని కల్పిస్తున్నది.

దాని పడగమీద మనిషికిలాగానే కళ్ళు, కనుబొమ్మలు, ముక్కు ఉన్నాయి. పైగా ఇది చాలా భయంకరమైన విషనాగు. దీనిని పెట్టెలో, బుట్టలో దేనికి బంధించినా ఉండదంటేదు. శ్రీ సిద్దీ దానిని వశపర్చుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తున్నది. అయినా ఆయన తన పట్టు వదలి లేదు. మరి కొన్ని రోజులు గడిచాక ఆ పాము తన స్వాధీనంలోకి రాగలదని, దాని విషగ్రంథులను తాను తీసివేయగలనని శ్రీ సిద్దీ ఆశిస్తున్నారు.

ఈ విచిత్ర విషసర్పాన్ని చూడడానికి దూర దూర ప్రాంతాల నుండి ప్రజలు శ్రీ సిద్దీ ఇంటికి వస్తున్నారు.

(హి. స.)

వేములవాడ, సెప్టెంబరు 15: ఇక్కడ ప్రముఖ శ్రీ రాజరాజేశ్వరాలయంలో నిన్నటినుండి గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభ మయినాయి.

దేశంలోని రెండు లక్ష్మీగణపతి విగ్రహాలలో ఒకటి వేములవాడలో ఉండడంవల్ల ఈ ఏడాది కూడా ఇక్కడకు వేలాదిమంది ప్రజలు వచ్చి పూజలు జరిపించారు. [హి. స.]

భారత ప్రభుత్వము

భారత తంతి తపాలా శాఖ

[1] గండి తెరువు [హైదరాబాద్] వద్దగల ఎర్త్ సాటెలైట్ స్టేషన్ భవనం కాంపౌండునందు 150 కె.వి.ఏ. ట్రాన్సు ఫార్మర్ సబ్—స్టేషన్ ఏర్పాటుచేసి, నిర్మించుట. అంచనా ఖరీదు. రు. 65,007. దరావత్తు సొమ్ము రు. 1625. [2] కరీంనగర్‌వద్ద పెలిసోన్ ఎక్చేంజి భవనంనందు 1 నంబరు 18 కె.వి.ఏ. ఇంజన్ ఆల్టర్‌నేటర్ సెట్టును ఏర్పాటు చేయుట మరియు బిగించుట. అంచనా ఖరీదు రు. 83,917. దరావత్తు సొమ్ము రు. 2,098. సమయం: 1 నెల. పైన పనులకు సీలు వేసిన అయిటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి అండ్ టి, ఎలక్ట్రికల్ డివిజన్, 3—4—783, లింగంపల్లి, హైదరాబాద్—500027 వారిచే తేది 26—9—1980 నాడు మ. 3 గం. వరకు అందుకొనబడును. టెండర్లు తేదీ26.9.80 నాడు మ. 3—30 గం. లకు తెరువబడును. నియమ నిబంధనలు, టెండరు ఫారములు/డాక్యుమెంట్లుకు ఒక్కొక్క దానికి రు. రు. 20.80 చెల్లించి, ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటుఒరిజినల్‌ను ఇటువంటి పనులలో నైపుణ్యంగలదని తెలుపు నిదర్శనములను డాఖలుపర్చి 25.9.80 నాడు మ.3 గం. వరకు ఏ పని దినమునన్నైనా ఆఫీసు పొందవచ్చును. davp 710 [842] 80

లేపాక్షి హేండీక్రాఫ్ట్స్ ఎంపోరియం,

గన్ ఫౌండ్రీ, హైదరాబాద్ వద్ద

మధ్యప్రదేశ్ హస్తకళల ఎగ్జిబిషన్

మరియు ప్రదర్శన

1980 సెప్టెంబరు 16 నుండి 20 వరకు

ప్రతి రోజు ఉ. 10 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు

ఈ ప్రదర్శనయందు శోక్రా లోహాల కళలు, రాతి మరియు కర్ర చెక్కడాలు, గిరిజనుల ఆయుధాలు, బస్తర్‌నుండి ఆభరణాలు మరియు ఇండోరు చర్మపు బొమ్మలు, భోపాల్ జరీ ఎంబాయిడరీ, మరియు జావాడ్, ఉజ్జయిన్ మరియు జైలోపూర్ ప్రింటింగ్ వస్త్రాలు ప్రదర్శింపబడును.

ఇవి కాకుండా ప్రదర్శన స్థలములో గిరిజన లోహాలు పోతపోయడం, రాతి, కర్ర, టెర్రకొట్టా, చర్మపు మరియు ప్రింటెడ్ వస్త్రాలతోదు సుప్రసిద్ధ నైపుణ్యంగల వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు.

మీకు హృదయపూర్వక స్వాగతం

ఇది లేపాక్షి ఎంపోరియం, హైదరాబాద్ వారి సహకారంతో అఖిల భారత హస్తకళల బోర్డు, భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖచే నిర్వహించబడింది.

davp 563(150)/80

కంపల్సరీ డిపాజిట్ ఇప్పుడు చెల్లించాలి

ఈ దిగువ పేర్కొన్నవారు కంపల్సరీ డిపాజిట్ చెల్లించాలి.

★ భారతీయ పౌరులలో వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు లేదా డిస్క్రిషనరీ ట్రస్టులో ట్రస్టీ.

★ ప్రస్తుత ఆదాయం రు. 15,100 కు తక్కువ కలవారు.

★ 1980 ఏప్రిల్ 1 నాటికి వయస్సు 70 సంవత్సరాలకు లోబడినవారు.

ఎప్పుడు డిపాజిట్ చేయాలి

మీరు అడ్వాన్సు పన్ను చెల్లించే వారయితే,

అడ్వాన్సు పన్ను చెల్లింపుకు సందర్భాన్ని బట్టి ఆఖరు తేదీ అయిన డిసెంబరు 15 లేదా మార్చి 15 నాటికి కంపల్సరీ డిపాజిట్ చెల్లించాలి.

మీరు అడ్వాన్సు పన్ను చెల్లించ నవసరం లేని వారయితే,

కంపల్సరీ డిపాజిట్ చెల్లించేందుకు ఆఖరు తేదీ మార్చి 31.

ఎక్కడ డిపాజిట్ చేయాలి

ఈ పథకం క్రింద మీరు ఎక్కడ కంపల్సరీ డిపాజిట్ చేసి ఉన్నట్టయితే, ఆ ఖాతా ప్రారంభించిన బ్యాంకులోనే ఇప్పుడు డిపాజిట్ చేయాలి. లేకపోతే ఈ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

★ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా

★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా దాని అనుబంధ శాఖ ఏదైనా

★ జాతీయం చేయబడిన ఏ బ్యాంకైనా

వడ్డీ:

డిపాజిట్ చేసిన నెల గాక ఆ తర్వాత నెల మొదటి తారీఖు నుండి కంపల్సరీ డిపాజిట్ మీద బ్యాంక్ డిపాజిట్ గరిష్ట రేటుకు సమానంగా ఇప్పుడు సాలుకు 10% వడ్డీ ఇస్తారు. ఆదాయం పన్ను చట్టంలో సెక్షన్ 80 ఎల్ క్రింద ఈ వడ్డీ మీద ఆదాయం పన్ను ఉండదు.

గడువులోగా చెల్లించకపోతే

డిపాజిట్ పూర్తి మొత్తాన్ని గడువులోగా చెల్లించకపోతే, అలా చెల్లించని డిపాజిట్ మొత్తంలో 25% జరిమానా చెల్లించాలి.

కంపల్సరీ డిపాజిట్ రేట్లు

ఇప్పటి ఆదాయం	కంపల్సరీ డిపాజిట్ రేటు
రు. 15,000 కన్న తక్కువ	ఏమీ లేదు
రు. 15,100 నుండి 25,000 వరకు	ఇప్పటి ఆదాయం రు. 15,710 మించకపోతే ప్రస్తుత ఆదాయం అంతటి మీద 4½% చెల్లించాలి. మొత్తం ఆదాయమునకూ రు. 15,000 కూ గల తేడా కన్న చెల్లించే డిపాజిట్ ఎక్కువగా ఉండకూడదు.
రు 25,001 నుండి 35,000 వరకు	రు. 1,125 ఇంకా రు. 25,000 పైబడిన ప్రస్తుతాదాయంలో 11%.
రు. 35,001 నుండి రు. 70,000 వరకు	రు. 2,225 ఇంకా రు. 35,000 పైబడిన ప్రస్తుతాదాయంలో 12½%
రు. 70,001 ఆపై మొత్తం	రు. 6,600 ఇంకా రు. 70,000 పైబడిన ప్రస్తుతాదాయంలో 15%

ఇప్పటి ఆదాయం అంటే

[1] అడ్వాన్సు పన్ను చెల్లించే వారికి ప్రస్తుత ఆదాయం అంటే, ఈ ఆర్థిక సంవత్సరంలో మీరు అడ్వాన్సు పన్ను చెల్లించేందుకు ప్రాతిపదిక అయిన మొత్తం ఆదాయానికి వ్యవసాయ నికర ఆదాయాన్ని కలుపుకోవాలి.

[2] అడ్వాన్సు ఆదాయం పన్ను చెల్లించే అవసరం లేనివారయితే 1981—82 అసెస్‌మెంట్ సంవత్సరం ఆదాయం పన్ను లెక్కింపులోకి వివిధ మార్గాలనుండి వస్తుందనుకున్న మొత్తం ఆదాయం— [కేపిటల్ గెయిన్స్, లాటరీలు, [క్రాస్ వర్డ్స్ పజిల్స్, పందేలు, షేకాటవంటి ఇతరముల నుండి గెలిచిన మొత్తాలు] ఇంకా వ్యవసాయంనుండి లభిస్తుందని అంచనా వేసిన నికరాదాయం.

అఖరు తేదీవరకు వేచి ఉండవద్దు. గడువు తేదీలోగా ఆర్థిక సంవత్సరంలో ఎప్పుడైనా ఒకటి, లేదా ఎక్కువ వాయిదాలలో డిపాజిటు చేయవచ్చు. సెప్టెంబరు 30 లోగా డిపాజిటు చేసినట్లయితే, సంపద పన్ను చట్టంలోని సి [1] [xxvi] ప్రకారం మినహాయింపు సదుపాయం వుంటుంది.

అందువలన

కంపల్సరీ డిపాజిట్‌ను గడువు లోగా చెల్లించండి

జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్
(రిసర్చ్, స్టాటిస్టిక్స్ & పబ్లికేషన్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూఢిల్లీ -110001

davp 80/191

రచయితలు దేశాన్ని గురించి యోచించాలని సూచన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, సెప్టెంబరు 15: రాజకీయ నాయకులే దేశాన్ని పరిపాలిస్తున్నారు. కాని మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రచయితలు, రచయిత్రులు దేశాన్నిగురించి ఆలోచించాల్సిన అవసరం ఆసన్నమయిందని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గంగాధరరావు చెప్పారు. ఆయన శ్రీమతి లక్ష్మీ రమణ రచించిన "బల్లకట్టు బాపులు" కథల సంపుటిని ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో ఆవిష్కరించారు.

శ్రీమతి లక్ష్మీ రమణ తన 11 కథల సంపుటాన్ని శ్రీ దేవులపల్లి రామానుజరావుకు అంకితం ఇచ్చారు. రచయిత్రి మాటాడుతూ స్త్రీలు అనుభవాలకు ఒక రూపం కల్పించినట్లు చెప్పారు. శ్రీమతి లక్ష్మీ రమణ రచించిన 'ఆంధ్రపత్రిక'లో ధారావాహికంగా ప్రచురించబడిన 'మూడుముగ్గులు'కు సాహిత్య అకాడమీ బహుమతి వచ్చింది.

డాక్టర్ శ్రీమతి రాచి భారతి పుస్తక పరిచయం చేస్తూ రాజకీయ నాయకుల పరాజయానికి ఉదాహరణ ప్రస్తుతం స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలే, కాబట్టి రచయిత్రుల బాధ్యత ఈ సమస్య పరిష్కారంలో ఏదైనా వుందన్నారు. 'బల్లకట్టు బాపులు' పుస్తకంలో స్త్రీ నైతిక విలువలను తిరిగి దిద్దినందుకు శ్రీమతి లక్ష్మీరమణను శ్లాఘించారు.

సాహిత్య పరిషత్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆచార్యుడు డాక్టర్ సి. నారాయణరెడ్డి అధ్యక్షత వహిస్తూ, రచయిత్రులు వ్రాస్తున్నది 'వంట యింటి సాహిత్యం' అనడంలో పూర్తి నిజం కాదన్నారు.

శ్రావణమాసంలో ఈ పుస్తకాన్ని అంకితం స్వీకరిస్తున్నందుకు దీన్ని ఒక రాకీగా పరిగణిస్తున్నానని శ్రీ దేవులపల్లి రామానుజరావు అన్నారు.

సాహిత్య పరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. రంగనాథరావు వందన సమర్పణ చేశారు.

కదిరిలోని విశ్వహిందూ పరిషత్ మాతృమండలివారిచే ఇటీవల అమృతవల్లి మాతృమండలి గ్రంథాలయ ప్రారంభోత్సవ సభలో శ్రీమతి జ్ఞానప్రసూనాంబ ప్రసంగిస్తున్న దృశ్యం, శ్రీ జి శేషగిరి రావు కూడా చిత్రంలో వున్నారు.

పాపులర్ షూ మార్టు

మా బ్రాంచీలలో జతలు కొని ఉచిత బహుమతి లాటరీ కూపన్లు కూడా పొందండి. మీకు నచ్చినవి, మెచ్చినవి మీకు అందుబాటైన ధరలవి కొనండి. అందుకోసం అన్ని పట్టణములలో మీకు అందుబాటులో వుండే ఏర్పాటు చేసి వున్నాము. SUVARNA

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, జోన్ నం. I, చార్మినార్, హైదరాబాద్.(వి.సి)

టెండరు నోటీసు

No. 26/EE/ZI/DB/80—81 తేదీ 8—9—1980
No. 76/PRS/80

ఈ క్రింద తెలిపిన పనిని చేయుటకై సీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నం. 1 ఎం.సి.హెచ్ వారిచే సర్దార్ పటేల్‌వద్దగల తమ కార్యాలయమునందు తేదీ 15—10—1980 నాడు మ. 3 గం. లకు అందుకొనబడి, అదేరోజు సా. 3—30 గం.లకు తెరువబడును.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌నందు రిజిస్టరుకాబడని టెండరుదారులు, ఒకవేళ రిజిస్టరుకాబడి నూతన నిబంధనల ప్రకారం రెన్యువల్ చేయించుకోని టెండరుదారులు టెండరు డాక్యుమెంట్లు కొనుగోలు చేయుక పూర్వమే నూతన నిబంధనల ప్రకారం రిజిస్టరు కాబడినట్లు లేదా రెన్యువల్ చేయించ వలసివుంటుంది. నూతన నిబంధనల ప్రకారం రిజిస్టరుకాబడని కాంట్రాక్టర్లకు టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడవు.

టెండరులకు దరఖాస్తుకు ఆఖరు తేది	9—10—1980
షెడ్యూళ్ళు లభించు తేది	13—10—1980 నుండి
టెండరు షెడ్యూలు ఖరీదు	రు. 48/—

ఇతర వివరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు—జోన్ నం. 1 సర్దార్ పటేల్ (చార్మినార్ సర్కిల్‌లో) నుండి ఆఫీసు వేళలో తెలిసికొనవచ్చును.

క్ర. సం.	పని పేరు	దరావత్తు	పని పూర్తికి గడువు
1.	మురికివాడల అభివృద్ధి పథకంక్రింద వార్డు నం.17నందు మూసీనగర్ ప్రాంతంలో 17—3—198/2/1 నుండి 17—3—325/5 వరకు డబ్ల్యు. బి. ఎం. రోడ్డు వేయుట.	రు. 775	ఒక నెల

(సం) గులామ్ మహ్మద్, బి.ఎస్.సి. టి.ఇ.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నం—1,
ఎం.సి.హెచ్.

DIPR No. 916/C3/Advt-2/80

నెల్లూరు జిల్లాలో కరువు పరిస్థితులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15: నెల్లూరు జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయనీ, వ్యవసాయ కార్మికులకు పనులు లేక బాధపడుతున్నారనీ, సహాయ కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరత ఎంతైనా ఉన్నదని ఆజిల్లా శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

జిల్లాలోని డెల్టాయేతర తాలూకాలలో చెరువులలో నీరు లేదనీ, ఇంతవరకు వరి నాట్లు పడలేదనీ, మెట్ట తాలూకాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నదనీ, శ్రీ రెడ్డి గురువారం ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

వెంకటగిరి, సైదాపురం, పాలూరు, రెడ్డిపల్లి, కల్లూరు, పలిచెర్లవారిపాలెం తదితర గ్రామాలలో రక్షిత నీటిసరఫరా పథకాలు మంజూరైనప్పటికీ ఇప్పటి వరకూ పని చేపట్టడం జరుగలేదని ఆయన అన్నారు. కేంద్ర సహాయ కార్యక్రమం క్రింద, ఆరు సూత్రాల పథకం క్రింద మంజూరైన రక్షిత నీటిసరఫరా పథకాల పని అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. మెట్ట ప్రాంతాలలో మంచినీటికై గొట్టపు బావుల త్రవ్వకానికి అవసరమైన రిగ్గులు లేవని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

నిధులు లేవనే కారణంపై కొత్తగా చిన్న తరహా నీటిసరఫరా పనులను ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. సంవాయుక్తరాజ శాఖకు చెందిన నీటివనరులు కూడా నిధుల కొరత కారణంగా నిర్లక్ష్యం చేయబడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తెరువుల నిర్వహణ పేరుతో ఏదో ఒక రాజకీయ వర్గానికి చెందిన కాంట్రాక్టర్లకు లాభంచేకూర్చే విధంగా నిధులు దుర్వినియోగంచేస్తున్నట్లు శ్రీ రెడ్డి ఆరోపించారు

అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

బొంబాయి, సెప్టెంబరు 15: మత తత్త్వం, అధిక ధరలకు వ్యతిరేకంగా తమ పార్టీ సోమవారంనుంచి ఆందోళన ప్రారంభించనున్నట్లు అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి లోగా దేశాంతి నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు ఏ ఐ సి పి కన్సల్టింగ్ కమిటీ రెండు రోజుల సమావేశం అనంతరం అదే విలేఖరుల తో మాట్లాడారు

కాంగ్రెస్ (ఐ) పట్ల పార్టీ వైఖరితో విభేదించిన డాంగేవర్గం ఈ కొత్త కమ్యూనిస్టుపార్టీని బలపరచే నెలకొల్పారు

ఏ ఐ సి సి మొదటి సమావేశ సమయంలో 28, 29, 30 తేదీలలో ఢిల్లీలో జరుగనుందని శ్రీమతి దేశాంతి తెలిపారు

అమ్మకము

Honda Japan (హోన్డా) మోటార్ సైకిల్ 90 సి.సి. మంచికండిషన్‌లో కలదు. వివరములకు : గోదావరీ టీట్ ఫండ్స్, గుంటూరు. ఫోన్ నెం. 24166 లేదా విజయవాడ ఫోన్ నెం. 62248.

భారత ప్రభుత్వము

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంవద్ద మెహిడ్రిపేట హౌసింగ్ కాలనీవద్ద సివిల్ సిస్టర్నను అభివృద్ధి పర్చుటకు అనుమతింపబడిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు తేది 18—9—80 నాటికి గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం—530004 వారిచే కోరబడుచున్నవి అంచనా ఖరీదు రు. 3,07,300. ధరావత్తు సొమ్ము రు. 6150. ఎం ఇ ఎస్ జాబితాలో లేని కాంట్రాక్టర్లు ఇతర డిపార్టుమెంటు జాబితాలోనున్నట్లు గల వృత్తపుల నకళ్ళు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, అర్హత సనదులు, ఎరియు గల రెండేండ్లలో తమచే నిర్వహింపబడివున్న పనుల వివరాలు ఏ హోదా గల అధికారిక్రింద నిర్వహించబడినది తెలియు జేయుచు దరఖాస్తులతో దాఖలు పర్చవలెను.

davp 683 [1118] 80

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. హెచ్. వారి కార్యాలయం, వాటర్‌వర్క్స్ సర్కిల్, హైదరాబాద్. ఎ.పి.

టెండరు నోటీసు

నం—159. తేది: 9—4—1980 నకు

సవరణ No. IV

పై టెండరు నోటీసునకు యీ క్రింది సవరణ జారీ చేయడమైనది.

1. సలాసు / డిసాండు డ్రాప్టుతో సహా టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 21.10.1980.
2. టెండరు డాక్యుమెంట్లు జారీ చేయు బడు తేది: 21.10.1980 వరకు.
3. సీలు చేసిన టెండర్లు అందుకొనబడు ఆఖరు తేది: 24.10.1980.

పై విట్ టెండరు నోటీసులోని యితర అన్ని యితర నిబంధనలలో మార్పు లేదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు/పి.హెచ్. వాటర్ వర్క్స్ సర్కిల్, హైదరాబాద్, [ఎ. పి.]

DIPR No. 1354/C2/Advt/80

19న శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశం?

[ఆంధ్రపత్రిక ప్రతినిధి)
న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:
ప్రస్తుత సూచనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్(ఐ) శాసనసభా పార్టీ సమావేశం ఈనెల 19 వ తేదీన జరగవచ్చు. డాక్టర్ చెన్నారెడ్డిని నాయకుడిగా నియమించే విషయంలో రాష్ట్ర నాయకులంతా శ్రీమతి గాంధీకి అధికారం ఇచ్చారు. అంటే ఏకగ్రీవంగా ఒకరి పేరును సూచించవలసినదిగా రాష్ట్ర నాయకులను ఆమె పదే పదే కోరుతూవచ్చారని శ్రీ భీష్మ నారాయణ్ సింగ్ సన్నిహిత వర్గాల ద్వారా తెలిస్తోంది. ముఖ్యమంత్రి పదవినుంచి డాక్టర్ చెన్నారెడ్డిని తొలగించాలని ఏకగ్రీవంగా కోరుతున్న రాష్ట్ర నాయకులు వారుని విషయం చెప్పవలసి వచ్చేసరికి తమ తమ పేర్లనే చెప్పించుకొంటున్నారు. ఈ పరిస్థితిలో శ్రీ రెడ్డికి వారుని నామినేట్ చేయడంతప్ప శ్రీమతిగాంధికి గత్యంతరం లేకుండా పోతోంది. అయితే నాయకత్వం విషయంలో శ్రీమతి గాంధీలో చనా సరళిని గురించి సూచన ప్రాయంగా కూడా ఇక్కడ తెలియడంలేదు. ఇంతవరకు తెలిసిందల్లా ఏదేశ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును, న్యాయ శాఖామంత్రి శ్రీ శివశంకర్‌ను కేంద్ర మంత్రి మండలినుంచి కదిపీఅలోచన లేదని మాత్రమే. తనకు ముఖ్యమంత్రి పదవి లభించే అవకాశం లేదని తెలిసిపోవడంలో శ్రీ శివశంకర్ కేంద్ర కార్మికమంత్రి శ్రీ అంజయ్యకు మద్దతు ఇస్తున్నారుకాని ముఖ్యమంత్రి పదవిని ఆశించేవారు పెక్కుమంది తనను కలిసికొంటున్నప్పటికీ శ్రీ నరసింహారావు మాత్రం తమ అభిప్రాయాన్ని ఎవరికీ ఏమీ చెప్పడం లేదు. ఈ విషయంలో శ్రీమతి గాంధి సూచన కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన చెబుతున్నారు.

తిరి తూర్పు సమితిలోని దిగువ తోట్లపల్లి గ్రామములో ఇటీవల ప్రాథమికోన్నత పాఠశాలకు తిరి మ్యాత్యమండలి అధ్యక్షురాలు శ్రీమతి కమలా శేషగిరిరావు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రము. బి. డి. ఓ శ్రీ జి. శేషగిరిరావు కూడా చిత్రంలో వున్నారు.

కట్నం తేకపోతే షాక్

పేరి, సెప్టెంబరు 15: వరకట్న పిశాచానికి బలియైన మరో యువతి కథ నేడిక్కడ వెలుగులోకి వచ్చింది.

యువతి తండ్రి కథనంప్రకారం గత సంవత్సరం మే నెలలో తన కుమార్తె శ్రీ యతీంద్రనాథ్ పేరు గల వ్యక్తికిచ్చి తన గ్రామమైన వరాదారీటానీలో ఉన్న ముహిళ్లలో వివాహం జరిపించానని చెప్పారు.

వివాహపూర్వం తన అల్లునికి ఉద్యోగం, నుంచివెలువను గురించి వివరించినప్పుడు కోపరేటివ్‌శాఖలో అధికారి అని తెలియజేశాడని అతని స్నేహితుల ద్వారా నమ్మేట్లు చేశాడని, అల్లునికి కట్నం కానుకలను ఇచ్చి వివాహం చేశానని, అతను ఆ కోపరేటివ్ శాఖలో గుమాస్తా అని తెలిసినప్పటికీ నిచారించక !అతనితో గౌరవప్రదంగానే మెలుగుతున్నట్లు తెలిపారు.

ఇంటికి భార్యను తీసుకెళ్లిన తరువాత మీ తల్లితండ్రులు తనకు సరియైన కట్నం ఇవ్వలేదని ఆ యువతిని సతీయించడం ప్రారంభించాడని తెలిసింది. చివరికి కోపంతో ఆమెను విద్యుత్ ఘాతానికి గురి చేసాడని, ఆమె పెట్టిన కేకలకు చుట్టుప్రక్కల వారు పరిగెత్తుకొని రాగా ఆమెను స్పృహతప్పి ఉన్న పరిస్థితిలో ఆస్పత్రిలో చేర్పించారని, మరురోజు ఆమె మరణించిందని తెలిసింది.

ఆస్పత్రినుండి ఆమె శవాన్ని తీసుకొని సాక్ష్యధారాలు లేకుండా ఉండటానికి దగ్గిరలో ఉన్న గంగానదిలో పారవేసినట్లు తెలిసింది.

ఆమె తల్లితండ్రులు పోలీసులకు రిపోర్టు నివ్వగా వారు ఆమె శవాన్ని గంగానదిలోంచి తీసినట్లు, ఆమె తండ్రి ముద్దాయిపై కటినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

రెండు నెలలు అక్రమ నిర్బంధం; మానభంగం

సిరిసిల్ల, సెప్టెంబర్ 15:
గంభీర్‌రావుపేట మున్సిపల్ నగర్ పాత బంగళాలో రెండు నెలలు అక్రమ నిర్బంధంలో వుండి మానభంగానికి గురైన గర్భిణి స్త్రీ నాగలక్ష్మి(25) నేటి సాయంకాలం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది.

నాగలక్ష్మి చనిపోతూ మంణవాంగ్మూలం మిచ్చిందని తెలిసింది.

ఈ అమానుషకృత్యాన్ని నిరసిస్తూ గంభీర్‌రావుపేట ప్రజలు సంపూర్ణ బంద్ జరిపి పెద్ద వూరేగింపు నిర్వహించారు.

పరారీలోవున్న నిందితులను పట్టుకొని శిక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నినాదాలు చేశారు. (హి.స.)

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : కిలాడి కృష్ణుడు—విక్రాంతి శేష్మహాల్, రామ్ థియేటర్, రాజేశ్వర్, పసుపు పారాణి—బసంత్, చిత్రాణి, శ్రీదేవి మీరా, సత్యం 70. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిమహాత్మ్యము—సాగర్, బాలాజీ, విజయలక్ష్మి. కేటుగాడు—శాంతి, అంజలి. కోడల్లొస్తున్నారుజాగ్రత్త—వెంకటేశ, అజంతా బెబ్బులి—సుదర్శన 35. అలంకార్. సీతారాములు—సుదర్శన్ 70. రౌడి రాముడు కొంటె కృష్ణుడు—సంగం. గయ్యాళి గంగమ్మ—సుభాష్. రగిలే హృదయాలు— సంధ్య 70. సుజాత—నర్తక. పున్నమినాగు— అమర్. శంకరాభరణం — అప్సర. చుట్టాలున్నారు జాగ్రత్త—స్వామి. వధూవరులు—నోబుల్. త్రిలోకసుందరి—శారద.

హింది : మన్‌సపంద్— షహిస్ 35, శామ్ థియేటర్. ఉన్నీస్ బీస్—దిల్‌షాద్, సుధా, స్కైలైన్, అంబ, పారడైజ—శోభన. కర్జ్—సంతోష్, నటరాజ. జ్యోతిబనే జ్వాలా—రామకృష్ణ 70. ఆషా—కిశోర్ సినిమా. ఖుర్బాని—ఫర్‌హిన్ 70. ప్రశాంత్, అల్కా. సౌదిన్‌సాన్‌కా—సప్న 35. ఎగ్రిమెంట్—జమ్రుద్. నాగిన్—కల్పన. అన్‌కే దీవానే—ప్రకాష్. స్వయంవర్ — నవ్‌రంగ్, మంజ నిర్‌కమల్—అత, దిల్ ఎగ్‌మందిర్ —అశా. జైసాకోత్సా —అశోక్. ఉపకార్—సత్య. జానీ దుష్మన్— జియా. అన్నే పరాయే—రాయల్. కారవాన్—మినర్వా. ఆలిబాబా అపర్ 40చోర్—సూరజ, వెంకటరమణ, ఆనంద్. ఏక్‌బార్ ఫిర్—రామకృష్ణ 35 బాస్ సహి. సుదరేంగే— తారకరామా. కాశ్మీర్‌కి కలి—కమల్. ధరమ్ ఏర్—మినీపాలెస్. లహూకే దొరంగ్—మనోహర్.

ఇంగ్లీషు: కోమా—సంగీత్. "ది స్పైహూ లవ్‌డ్‌మీ"—లిబర్టీ. హెర్క్యులస్ అన్ చెయిన్‌డ్— ప్లాజా. ది కాల్ మి ట్రెయిట్—ఎవరి. ఇంటర్‌నేట్ ఆఫ్ కంపెలి—స్టెర్లింగ్ 35. సూపర్ సానిక్‌మాన్—శ్రీనివాస 35. మలయాళం:— జస్ట్ అప్ టు డేట్ ప్లీస్— లైట్‌హౌస్. కాపిశాచి కన్నె పిల్లలు— డ్రీంలాండ్.

ఉదయం సినిమాలు

తెలుగు:— అస్త్రపరులు— సంధ్య 70 ఆవేశం— మనోహర్. విమల— మీరా మొనగాడొస్తున్నాడు జాగ్రత్త— కల్పన. కిలాడి కృష్ణుడు— సుదర్శన్ 70. మా భూమి— సుదర్శన్ 35. సీతారాములు— అత. పొదరిల్లు— అజంతా. యువతరం కదిలింది— వెంకటరమణ, సుభాష్. శంకరాభరణం— మంజ. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం— వెంకటేశ, చిత్రాణి. చుట్టాలువ్వారు జాగ్రత్త— సంగం, అంజలి. కేటుగాడు— విక్రాంతి. సప్రాస శిరచ్ఛేద అపూర్వచింతామణి— శాంతి. కీలుగుర్రం— శ్రీదేవి. రాధ— సాగర్. నేనంటే నేనే— శారద. కంచికామాక్షి— ప్రకాష్. ధర్మచక్రం— నర్తకి.

హిందీ:— ధూంద్— లిబర్టీ. దోబదన్— జమ్రుద్. మేరే జీవన్ సాథీ— అశోక్. సీతారా— సంతోష్. దపూల్— దిల్‌షాద్. తరాన— రాయల్, సంగీత్. సావన్ ఆనేదో— ఫర్‌హిన్ 70. సయ్యా— సప్న 35. సర్కారి మెహమాన— నవ్‌రంగ్. ప్యారేకే కబీనీ— ఆనంద్. దేశ్‌పరదేశ్— జియా. జహాన్— షహిస్ 35. ఏక్ కిలాడి భావన్ పతే— మినర్వా. మనపసంద్— కిషోర్ సూరజ— నటరాజ. హమ్‌సహి సుధరేంగే— ప్రశాంత్.

ఇంగ్లీషు:— సైలెంట్ మూవీ— సంగీత్
మలయాళం:— కామపిశాచి కన్నెపిల్లలు— శ్రీనివాస 35. సత్రత్తిల్ బరురాత్రి— మినీ పాలెస్.

హిందూ మహాసముద్రంలో సైనిక పోటీ:భారత్ జాంబియా ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:
శాంతియుతంగాను, సంప్రతింపుల ద్వారా అన్నిరకాల సమస్యకు రాజకీయ పరిష్కారం అవసరత గురించి క్రమంగా సూక్ష్మమయిన అభిప్రాయం రూపొందుతున్నదని భారత, జాంబియాలు గుర్తించాయి. ఈ ప్రాంతంలో అన్నిదేశాల స్వతంత్ర, విబంధ ప్రతిపత్తిని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించగల రాజకీయ పరిష్కారానికి సాగే ప్రయత్నాలు ఫలించగలవన్న ఆశను ఒక సమిష్టి ప్రకటనలో వ్యక్తం చేశాయి.

జాంబియా అధ్యక్షులు శ్రీ కెనెత్ కవుండా భారత సందర్శన ముగిసిన పిదప వెలువడిన ఈ ప్రకటనలో ఇటీవలి నైరుతి ఆసియా పరిణామాలు ఉద్రిక్తతలను పెంచుతున్నవని అగ్రరాజ్యాల మధ్య ఘర్షణ ప్రమాదం కూడా హెచ్చిందని రెండు దేశాలు స్పష్టం చేశాయి.

శ్రీ కవుండా ఇక్కడ నాలుగు రోజులున్న పిదప కలకత్తాకు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రభృతులు వీడ్కోలిచ్చారు. జీగో గార్బియా నహిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాల సైనిక ఉనికి, పోటీ కొనసాగింపు పట్ల రెండు దేశాలు తీవ్రాందోళన వ్యక్తం చేశాయి. ఈప్రాంతపు దేశాల మావనను పాటించకుండా అగ్రరాజ్యాలు తమ సైనిక పోటీని ఉధృతం చేస్తూ శాంతి స్థిరత్వాలకు భంగం కలిగిస్తున్నాయని పేర్కొన్నాయి. ఆయుధాల పరిమితపై చర్చలను రెండు అగ్ర రాజ్యాలు నిలుపు చేయడం పట్ల విచారం వెలిబుచ్చాయి. ఈ ప్రాంతపు రాజ్యాలతో అగ్రరాజ్యాల సహకరించి 1981 లో హిందూ మహాసముద్రం గురించి శ్రీలంకలో జరుగనున్న మహాసభ విజయవంతమయ్యేట్లు చూడాలని కోరాయి.

దక్షిణాఫ్రికాలోని విముక్తి పోరాటాలకు శ్రీమతి గాంధి మద్దతు ప్రకటించారు. ఆఫ్రికాలో ఉద్రిక్తత, ఘర్షణ నివారించాలంటే నామిబియా విమోచన సాధించబడాలని శ్రీమతి గాంధి శ్రీ కవుండా అంగీకరించారు. దక్షిణాఫ్రికా ఇతర రాజ్యాంపై సాగిస్తున్న దురాక్రమణ, దాడులను శ్రీమతి గాంధి ఖండించారు. భారత్ ఇస్తున్నమద్దతుకు శ్రీ కవుండా తమ హర్షం వ్యక్తం చేశారు.

ఆగ్నేయాసియాలో సంప్రతింపుల ద్వారా పరిస్థితి మెరుగుపరచవచ్చని ఉభయ దేశాలు అభిప్రాయపడ్డాయి. అన్నిదేశాల సార్వభౌమాధికారం గురించాలని ఇందు కనుగుణమయిన పరిష్కారములు సృష్టించబడాలని మూచించాయి. అక్రమిత అరబ్ ప్రాంతాల నుంచి ఇస్రాయిల్ ఉనపంహరించుకోవాలని కోరాయి. పాలస్తీనా సమస్య పరిష్కారం కానిదే ఏ ప్రయత్నము ఫలించదని స్పష్టం చేశాయి.

ప్రపంచం అణ్వస్త్రరహితంగా వుండాలన్న లక్ష్యాన్ని రెండు దేశాలు నొక్కి చెప్పారు. ఏ ఒక్క ప్రాంతాన్ని ప్రత్యేకించి అణ్వస్త్ర రహిత మండలంగా రూపొందించాలనడం, భాద్యం కాదని, ఇది ప్రాథమిక అణ్వాయుధాల భంగకరమని వివరించాయి.

విబంధ నీతి పట్ల శ్రీమతిగాంధి శ్రీకవుండా దృఢ విశ్వాసాని పునరుద్ఘాటించారు.1981లో జరిగే విబంధ రాజ్యాల విదేశాంగమంత్రుల సభ జయప్రదం గావించడానికి కృషి చేయాలని రెండు దేశాలు అంగీకరించాయి.

ప్రపంచ ఆర్థిక పరిస్థితి క్షీణిస్తున్నది. ఇది వర్తమాన దేశాలకు బాధాకరము. కనుక ఈ పరిస్థితి మెరుగుపరచే తక్షణ చర్యలు గైకొనాలి. అంతర్జాతీయ ఆర్థిక సహకారం విషయమై సమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని పాటిస్తున్నాము.

భారత్, జాంబియాల మధ్య ఆర్థిక, సాంకేతిక, శాస్త్ర విజ్ఞాన రంగాలో సంబంధాలు మెరుగవుతున్నాయి. లఘుపరిశ్రమలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాలలో సన్నిహిత సహకారానికి వప్పందం కుదరడం సంతృప్తికరం. ప్రస్తుత బుబాల వాడకం, ప్రభుత్వ స్థాయిలో బుణ కల్పన విస్తృతి గురించి ఉభయ నాయకులు అంగీకరించారు." అని పేర్కొనబడింది.

విమానాశ్రయం వద్ద శ్రీ కవుండా మాటాడుతూ తమ సందర్శన సంతృప్తికరమని వర్ణించారు. శ్రీ సంజీవరెడ్డి పిడ్కోలు చెప్తూ శ్రీ కవుండా రాక ఫలప్రదమన్నారు. ఉభయదేశాలు కలసిమెలసి పని చేయడానికి ఈ చర్చలు తోడ్పడుతున్నవని చెప్పారు. శ్రీ కవుండా త్రివిధ బలాల సైనికసందర్శనాన్ని స్వీకరించారు. 21 తుపాకుల వందనాలు బద్దాయి.

ఏడాది అభిరుచుకు వేదలకు లక్ష పక్కా ఇళ్ళ నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 15 :
బలహీన వర్గాల వారికి ఈ సంవత్సరాంతంలోగా లక్ష శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని గృహ నిర్మాణం, హరిజన సంక్షేమ శాఖల మంత్రి శ్రీ కోనేరు రంగారావు వెల్లడించారు.

శ్రీ రంగారావు సోమవారంనాడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, బలహీన వర్గాలకై నిర్మిస్తున్న గృహాలు సిమెంట్ కొరత వల్ల ఆగడం జరుగలేదని, తమకు ఈ కార్య క్రమాలకై కావలసిన సిమెంట్ కోటా యివ్వబడుతోందని చెప్పారు.

బలహీన వర్గాలకు 50 వేల శాశ్వత గృహాలు నిర్మాణం గతంలో చేపట్టబడింద ఈఏడాదిలోనే 50 వేల గృహాలు ఈపథకం క్రింద చేపట్టామని ఆయన తెలిపారు.

ఈపథకం క్రింద నిర్మించే ఒక్కొక్క గృహానికి రు. 5వేలు ఖర్చు కాగలదనీ, రు. 2వేల ఇవ్వడం జరుగుతుందనీ, రు. 1600 గృహం పొందే వ్యక్తి భరిస్తారనీ, మిగతా సొమ్ము సబ్సిడీగా ఇవ్వబడుతుందని మంత్రి వివరించారు.

ఇళ్ళ స్థలాలు ఇచ్చినచోట్ల రుణం తీసుకునేందుకు ముందుకు వచ్చేవారికి గృహ నిర్మాణం చేపట్టబడుతుందనీ ఇప్పటి వరకూ దాదాపు 13 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు పట్టాలు ఇచ్చామని శ్రీ రంగారావు తెలియ జేశారు.

బలహీనవర్గాల వారికి ఈఏడాదిరాష్ట్రంలో 3 లక్షల గుడిసెలు నిర్మించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు.

ఇళ్ళ స్థలాల కొరకు భూమిని ముందుగా స్వాధీనం చేసుకోవలసిందిగా జిల్లా అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో తమపార్టీ, ప్రభుత్వం సుదృఢంగా ఉన్నదనీ, రాష్ట్రంలో ప్రతి చోటా తమకు మంచి సుదృఢత లభించిందని శ్రీ రంగారావు పేర్కొన్నారు.

గుంటూరులో ఇటీవల ఇళ్ళ స్థలాలపై ఇచ్చిన పట్టాలు సారంబోకు భూములు శ్మశానాలకు సంబంధించినవని వచ్చిన ఫిర్యాదులను గూర్చి ఒక పత్రికా ప్రతినిధి ప్రస్తావించగా మంత్రి ఆవాదాన్ని ఖండిస్తూ ఎక్కడైతే భూమిని స్వాధీనం చేసుకున్నామో ఆ భూములనే పట్టాలు ఇచ్చామని మంత్రి వివరించారు.

కృపలూనికారు అపహరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:
వయోవృద్ధులు, గాంధేయులు ఆచార్య జె. బి. కృపలాని కారును ఈనెల 5వ తేదీన ఎవరో అపహరించారు.

[illegible] కారును నిన్న కన్నాట్ ప్లేస్ [illegible] అతుల్ గ్రోవ్ రోడ్‌మీద [illegible] స్వాధీనం చేసు[illegible] దాని కారు నెంబర్‌ప్లేట్‌ను [illegible] దాచేశాడు. (హి. స.

జాంబియా సందర్శనకు అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:
జాంబియా సందర్శించవలసిందిగా ఇచ్చిన ఆహ్వానానికి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి గాంధి అంగీకరించారు. శ్రీ రెడ్డి వచ్చేవిడాదిలో జాంబియా సందర్శించవచ్చని శ్రీ కవుండా మాచించారు.

ప్రధాని నిర్ణయానికి నిబద్ధుణ్ణి : వి. పి. సింగ్

లక్నో, సెప్టెంబరు 15 :
సబలకి రాజీనామా ఇవ్వడానికి అనుమతి కోరుతూ ప్రధాని లేఖపై ప్రధాని శ్రీమతి గాంధి ఏనిర్ణయం గైకొన్నా అందుకు తాను కట్టుబడి వుంటానని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. సింగ్ నేడు విలేకరులతో చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశంలో పాల్గొనేందుకు తాను ఢిల్లీ వెళ్తున్నానని, ప్రధానిని కలుసుకుని రాజీనామాను అనుమతించ వలసిందిగా కోరతానని అయన తెలిపారు. ప్రధాని అందుకు అంగీకరించకపోతే ఏమి చేస్తారని ప్రశ్నించగా, అదే నిర్ణయం గైకొన్నా దానిని పాటిస్తానని అయన అన్నారు.

తాను ప్రధానికి వ్రాసింది రాజీనామా లేఖ కాదని, రాజీనామాకు అనుమతి మాత్రమే కోరానని ఆయన సులోక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ రాజీనామా వ్యవహారమంతా ఒక నాటకంగా ప్రచురితాలు వస్తుండడం విచారించదగినదని ప్రధానికి రాశానని, ప్రతి పక్షాలు సరాసరి విధంగా భావిస్తే లాభం చేయగలిగింది ఏమీ లేదని శ్రీ వి. పి. సింగ్ అన్నారు. తన వైఖరిలో మార్పులేదని, రాజీనామాను ఆమోదించవలసిందిగా ప్రధానిని గట్టిగా కోరతానని అయన చెప్పారు.

రాజీనామా గురించి పత్రికలలో ప్రచురించడం వల్ల రాష్ట్రంలో పాలనా యంత్రాంగం గందర గోళంలో పడుతుందనీ విమర్శించడం ఆయన తిరస్కరించారు. పార్టీలో అసంతృప్తి తమ నిర్ణయానికి కారణం కాదని, కూడా ఆయన అన్నారు. శాసన సభలో కాంగ్రెస్ [ఐ]కి పెద్ద మెజార్టీ వున్నదని తన రాజీనామా వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ [ఐ] ప్రభుత్వం కొనసాగడానికి ఏలాంటి ఆటంకం వుండదని ఆయన చెప్పారు.

అసెంబ్లీలు

శ్రీ వి. పి. సింగ్ ప్రధానికి వ్రాసింది రాజీనామా లేఖే అని, అదద్దర్మ ముఖ్యమంత్రి సభలో కూర్చోవడానికి రాజ్యాంగం అనుమతించదు కాబట్టి సభన వాయిదా వేయాలని యు. పి. శాసనసభలో ప్రతిపక్ష నాయకులు నేడు డిమాండ్ చేశారు. శ్రీ వి. పి. సింగ్ రాజీనామా వ్యవహారం ఒక నాటకమని వారు విమర్శించారు

ఏది ముఖ్యమంత్రి పార్టీ అంతరంగిక వ్యవహారమని, సభలో చర్చించడానికి వీలేదని స్పీకర్ స్పష్టం చేయగానే ప్రతిపక్షాలు సభనుండి వాకవుట్ చేశాయి.

ముదాసుకు రాష్ట్రపతి రాక

మద్రాసు, సెప్టెంబరు 15:
రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి విమాన బలానికి చెందిన ప్రత్యేక విమానంలో నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

గవర్నరు శ్రీ ప్రభుదాస్ పట్వారీ, ఆర్థిక మంత్రి శ్రీ నెడుంతెలియర్ తదితరులు విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి అమిళనాడులో 4 రోజులు పర్యటిస్తారు.

నేడు ఆయన యిక్కడి నుండి విమాన బలానికి చెందిన 'ఏవ్రో' విమానంలో కోయంబత్తూరుకు వెళ్ళారు. ఆయన వెంట గవర్నరు వున్నారు.

రోశయ్య ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 15:
అమ్మకంపన్ను విషయాలపై ఈనెల 16, 17 తేదీలలో ఢిల్లీలో జరిగే రాష్ట్ర, ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖామంత్రి శ్రీ కె. రోశయ్య సోమవారం సాయంత్రం ఇక్కడ నుండి ఢిల్లీ వెడుతున్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తన తరపున ఈ సమావేశానికి తమను హాజరు కావలసిందిగా ఆడిగారని శ్రీ రోశయ్య సోమవారం ఇక్కడ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ సమావేశాన్ని కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ వెంకట్రామన్ ఏర్పాటు చేశారు.

వివిధ రాష్ట్రాలలో వాణిజ్య పన్నుల విధానం వేర్వేరుగా ఉన్నదనీ, ఈ విధానాన్ని ఒకే రకంగాను సూక్ష్మీకరించడానికి ప్రయత్నం జరుగుతుందని ఆయన చెప్పారు.

అమ్మకంపన్ను ద్వారా ఈ ఏడాది రాష్ట్రం సుమారు రు. 240 కోట్ల ఆదాయం రాగలదని అంచనా వేయబడినట్లు మంత్రి తెలిపార్.

ధాన్యానికి మద్దతు ధర: త్వరలో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:
ఈ పంట తరుణంలో ధాన్యానికి ఇచ్చే మద్దతు ధర గురించి కేంద్ర మంత్రిమండలి త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని వ్యవసాయ మంత్రి రావుబీరేంద్రసింగ్ విలేకరులకు చెప్పారు. ధర నిర్ణయించే టప్పుడు పెరిగిన ఎరువుల ధరలను కూడా దృష్టిలో పుంచుకుంటుందని ఆయన తెలియచేశారు.

గోధుమను దిగుమతి చేసుకునే ప్రతిపాదన గాని, అలా చేయవలసిన అవసరం గానీ లేదని ఆయన చెప్పారు.

లోకసభ సభ్యుని ఇంటిలో దొంగతనం

న్యూఢిలీ, సెప్టెంబరు 15:
లోక్‌సభ సభ్యులు శ్రీ భీభారామ్ జైన్ నివాస గృహంలో నిన్నరాత్రి దొంగతనం జరిగింది. దాదాపు 40 వేల రూపాయలు సామానులు పోయినట్లు శ్రీ జైన్ చెబుతున్నారు.

కారు ప్రమాదం: బాలిక మృతి

నిజామాబాద్, సెప్టెంబరు 15
కామారెడ్డికి మూడు కిలోమీటర్ల దూరంలో పొలం పని మీద వెడుతున్న కుమారి సావిత్రి (10) మీద నుండి కారు వేగంగా దూసుకొనిపోవడంతో బాలిక మరణించింది. పారిపోతున్న కారు డ్రైవరును ఎదురు వైపు వస్తున్న బస్సులో వి ప్రయాణికుల పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు.

కొనఉపిరిలో ఉన్న సావిత్రిని కామారెడ్డి వైద్యశాలలో చేర్పించిన తర్వాత ప్రాణాలు కోల్పోయింది. సావిత్రితోపాటు వెడుతున్న మరో బాలిక రాజేశ్వరికి బలమైన గాయాలు తగిలినాయి. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. మోహన్‌రాజు అధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ విజయదర్శనరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కాన్సర్‌కు మందు

బొంబాయి, సెప్టెంబరు 15:
కాన్సర్ వ్యాధి నివారణకు పశ్చిమ జర్మనీ మందుల కంపెనీ "ఇటర్ ఫెరన్" అనే పేరుగల మందును విస్తృతంగా ఉత్పత్తి చేయడానికి నిర్ణయించింది.

కాన్సర్ వ్యాధిని నిరోధించే ఇటర్‌ఫెరన్ బనే శక్తి మానవదేహంలో అతి స్వల్పంగా ఉంటుంది. ఇటర్‌ఫెరన్ శక్తిని కోల్పోతే కాన్సర్ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

జెమినీకాలనీలో వినాయక ఉత్సవం

హైదరాబాదు, సెప్టెంబరు 15,
ముషీరాబాదు జెమినీకాలనీలో వినాయక ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు నరసింగరావు, స్వామి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నిలువెత్తు విగ్రహాన్ని నారాయణస్వామి కొని ఇచ్చారు. ఉదయత్రీ యువజన మండలి కార్యకర్తలు శ్రీయుతులు వెంకటరెడ్డి, డి. కృష్ణ, కె. వెంకటరెడ్డి, బాలనరసింహం, సత్యనారాయణ, లతీఫ్ మోహన్, దశరథరామరాజు, ముకేందర్, యాదిరెడ్డి, పాండు, ప్రభాకర్‌రెడ్డి, విజయకుమార్ చొరవ తీసుకున్నారు. కార్యక్రమాలు జరిగే ఈ ఉత్సవంలో పాటలు, డాన్సులు, భక్తులకు ప్రసాదాలు ఉంటాయి.

వ్యాఖ్యకు సైతం అనర్హం: రాజీనామాలా డిమాండ్‌పై విద్యామంత్రి వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 15:
తాము రాజీనామా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 50 మంది శాసనసభ్యులు చేసిన ప్రకటన వ్యాఖ్య చేయడానికి అర్హమైనదిగా తాము భావించడం లేదని విద్యాశాఖామంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డి అన్నారు.

ఇక్కడ సచివాలయంలో సోమవారం ఉదయం పత్రికా ప్రతినిధులు విద్యామంత్రిని కలిసి, ఇందిరాకాంగ్రెస్‌కు చెందిన 50 మంది శాసనసభ్యులు చేసిన ప్రకటనపై వ్యాఖ్య చేయవలసిందిగా అడగ్గా ఆయనపై పై విధంగా పేర్కొన్నారు.

ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలలో జరిగిన అవకతకల వల్ల వేలాది విద్యార్థులు ఇబ్బందుల పాలవడం వల్ల విద్యామంత్రిని బర్తరఫ్ చేయాలని పాలకపక్షానికి చెందిన 50 మంది శాసనసభ్యులు మొన్న ఒక ప్రకటనలో ముఖ్యమంత్రిని కోరారు.

ఇంటర్మీడియెట్ పరీక్షలలో జరిగిన అవకతకల గూర్చి విచారించేందుకు ఒక సంఘాన్ని నియమించడం జరిగిందనీ, ఆ సంఘ నివేదిక రెండు మూడు రోజుల్లో రావచ్చునని మంత్రి అన్నారు.

ఆ నివేదికను అనుసరించి ఏమి చెయ్యాలో అది చేస్తామని మంత్రి అన్నారు.

ఇంటర్మీడియెట్ బోర్డుకు సంబంధించి అన్ని విషయాలు సాకల్యంగా ఆ సంఘం చర్చిస్తుందని తాము భావిస్తున్నామనీ తప్పు చేసిన వారిపై నిర్భయంగా తగిన విధంగా కటిన చర్యలు తీసుకొనగలమని మంత్రి పేర్కొన్నారు.

పరిపాలనా సంబంధమైన నిర్ణయాలు తాము తీసుకున్నందు వల్ల ఇంటర్మీడియెట్ బోర్డులో అవకతవకల జరిగాయని తాము అనుకోవడం లేదని శ్రీ వెంకట్రామారెడ్డి అన్నారు.

ఏలూరు సమావేశం ఉద్దేశాలపై పరకాల వివర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద, సెప్టెంబరు 15:
రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం నెలకొని ఉన్న సందర్భంలో పశ్చిమ నదిపై వంతెన నిర్మాణాన్ని గూర్చి ఇటీవల ముఖ్యమంత్రి ఏలూరులో ఏర్పాటు చేసిన సమావేశం రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదేనని గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పరకాల శేషావతారం వ్యాఖ్యానించారు.

ఈ వంతెనకు సంబంధించి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన శాసనసభ్యులు అనేక పర్యాయాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రాలు ఇవ్వడం జరిగిందనీ, ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ క్లిష్ట పరిస్థితి ఏర్పడి ఉన్న తరుణంలో ముఖ్యమంత్రి ఉలిక్కిపడి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం దురుద్దేశ్యంతో కూడుకున్నదిగాక మరేమిటి అవుతుందని శ్రీ శేషావతారం సోమవారం సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ వంతెనకు సంబంధించిన ప్రాంతంలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు సమావేశంలో లేరనీ, ఈ సమావేశంలో ఏమి చర్చించారు, ఏమి నిర్ణయాలు తీసుకొన్నారని ఆయన ప్ర

గంటల పంచాంగం

1980సం॥ సెప్టెంబర్ 16వ మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సం. భాద్రపద శుద్ధ నవమి (పూర్తి), అనూరాధ వ. 3—12, వర్జ్యం రా. 9—14 ల 10—58 కు.
1980సం॥ సెప్టెంబరు 17 బుధవారం శుద్ధ నవమి ఉ. 6—54, జ్యేష్ఠ సా. 5-03, వర్జ్యం రా. 1—26 ల 3—06 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకువికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రౌద్రనామం. భాద్రపద శుద్ధ నవమి
మంగళవారం

భారత్. జాంబియా సంమీభావం

శ్రీ కెన్నెత్ కౌండా ఆఫ్రికా ఖండపు రాజకీయ నాయకులలో ప్రథమ శ్రేణికి చెందినవారు. జాంబియా అధ్యక్షుడుగా ఆయన భారతదేశానికి రావడం చెప్పుకోతగిన విశేషాలలో ఒకటి. భారత ప్రధానమంత్రి శ్రీమతి గాంధీతో శ్రీ కౌండా కలిసి చేసిన ప్రకటన ఈ రెండు దేశాల మధ్యన ఉండే మంచి సంబంధాలకి ఒక నిదర్శనం. ఇద్దరూ ఆఫ్ఘనిస్తాన్ సమస్యకి రాజకీయ పరిష్కారం అవసరం అన్నారు; హిందూమహాసముద్రం ప్రాంతంలో అగ్రరాజ్యాల పోటీలని ఖండించారు; అమెరికా, రష్యాల మధ్య ఆయుధాల నియంత్రణకి సంబంధించిన చర్చలు నిలిచిపోవటం శోచనీయం అన్నారు; హిందూమహాసముద్రం "శాంతి మండలం"గా రూపొందాలన్న ప్రతిపాదనకి తమ మద్దతు తెలిపారు; దక్షిణ ఆఫ్రికా వైఖరిని ఖండించారు; జింబాబ్వే స్వతంత్రదేశం కావటంపట్ల తమ హర్షాన్ని వెల్లడించారు; ఇస్రాయేల్ విధానాలని నిశితంగా విమర్శించారు: అగ్నేయఆసియా పరిణామాలని స్పృశిస్తూ అన్ని దేశాల సార్వభౌమాధికారాలూ గౌరవింప తగినవని అన్నారు; పాలస్తీనావాసులు తమ జన్మహక్కుని పొందాలని వక్కాణించారు. ఆఫ్‌గనిస్తాన్‌ని ప్రవేశించిన సేనలు రష్యావి కాక ఇంకొక దేశానివి అయితే ప్రస్తుతపు ప్రకటన ఏవిధంగా ఉండేదో చెప్పటం కష్టం. రాజకీయ సమస్య అంటే యుద్ధం లేకుండా వచ్చే సమస్యలని జాంబియా, భారతదేశం ప్రభుత్వాలవారు భావిస్తున్నారని ఊహించాలి. రష్యా, అమెరికాల మధ్య పోటీలు కొనసాగినంత కాలమూ ఉద్రిక్త పరిస్థితులు తప్పవు. హిందూమహాసముద్రం కాని, మరేప్రాంతం కాని వీటిని తప్పించుకొనలేవు. దక్షిణ ఆఫ్రికా విధానాలు తెల్లజాతివారు అధికులు అనే సిద్ధాంతంమీద ఆధారపడుతున్నాయి. ఈ సిద్ధాంతం త్వరలోనే ఏమాత్రం గుర్తింపు లేకుండా నశించిపోతుందని ఆశించాలి. ఇస్రాయేల్ పట్ల సాధుభూతికలవారికి కూడా ఇటీవల కొంతకాలంగా ఆ దేశం అనుసరిస్తున్న విధానాలు ఆశ్చర్యం కలిగించేట్లుగా ఉన్నాయి. అరబ్బు దేశాలు, ఇస్రాయేల్ ఎప్పుడో అప్పుడు శాంతియుత సహజీవనాన్ని అవలంబించగలవని ఎదురు చూడటంలో తప్పులేదు. పాలస్తీనా ఉద్యమాల నాయకులు సయితం యదార్థాన్ని గుర్తించగలరని భావించాలి. అగ్నేయ ఆసియాని పీడించే సమస్యలలో ముఖ్యమయినది కంపూచియాలో పోలపాట్, జియంగ్ సమ్రిన్‌ల వర్గాలమధ్య విధానాల సమస్య. పోలపాట్ పరిపాలనలో ఊహించి అందని దారుణాలు జరిగిన మాట నిజం. అయినప్పటికీ ఆయన వర్గానికి ఇంకా కొంత బలం ఉన్నట్లు తోస్తుంది. కంపూచియా త్వరలో ఈ చిక్కులోనుంచి బయట పడగలదని ఆశించటం సమంజసంగా ఉంటుంది. కంపూచియా వ్యవహారాలలో ఇతర దేశాల పెత్తనం ఉండరాదు.

చిన్ననాడే రోగులకు సేవచేసిన ఇందిర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : శ్రీమతి ఇందిరాగాంధి తన బాల్యంలోనే సంఘసేవ,మానవసేవ చేసిన ఉదంతం నిన్నిక్కడ తెలియవచ్చింది. 1931 లో కాల్పులలో గాయపడిన కొందరు యువకులను ఆమె సంరక్షణ చేయవలసి వచ్చింది.

ముఖ్యంగా ఒక యువకుడు బరిసె బయటపడాలని ఆమె కోరుకొనేవారు.దేవుని నీద నేను భారం వేశాను... ఈ వ్యక్తి బ్రతకాలని అని ఆమె అనుకొనేవారు. ఆ వ్యక్తి కోలుకున్నాడు. అప్పుడు ఆసుపత్రులన్నీ ప్రభుత్వం క్రిందే ఉండేవి. కాల్పులలో గాయపడిన వారికి చికిత్స చేయడానికి ఏ వైద్యునికి అనుమతించేవారుకాదు. శ్రీమతి కమలానెహ్రూ తమ ఇంటిలోని ఒక గదిని వార్డుగా మార్చారు. వైద్యులు రాత్రిపూట వచ్చి చికిత్స చేసి వెళ్లేవారు. ఇందిర, ఆమె స్నేహితురాండ్రు నర్సులుగా వ్యవహరించేవారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని నిన్నిక్కడ అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థలో నర్సింగ్ విద్యార్థుల దీక్షాధాన ఉత్సవంలో ప్రసంగిస్తూ పై విషయాలను వెల్లడించారు. ఆసుపత్రిలో చేరటం దురదృష్టకరమే కావచ్చు కాని నుంచి నర్సుల మధ్య ఉండడం అదృష్టం అని శ్రీమతి గాంధి సభికుల నవ్వుల మధ్య అన్నారు.

హోంమంత్రి నివాసం ఎదుట జనతా కార్యకర్తల ధర్నా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: ధరల పెరుగుదల నిరోధించడంలోను, శాంతిభద్రతలు మెరుగుపరచడంలోను ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా 250 మంది జనతా పార్టీ కార్యకర్తలు జోరీయాంగ్ మంత్రి నివాసం ఎదుట 'ధర్నా' సాగించారు. పార్టీ కార్యదర్శులు శ్రీ సురేంద్రమోహన్, శ్రీ రామకృష్ణ హెగడే ప్రభుత్వ అసమర్థతను విమర్శించారు.

"పని చేయగల ప్రభుత్వాన్ని ఎన్నుకోండి" అనే నినాదాన్ని ఇస్తూ ప్రజల దీర్పును కాంగ్రెసు(ఇం) కోరింది. దాని అసలు పనులు ప్రారంభమే కాలేదు. పై పెచ్చు కేంద్రంలోను, రాష్ట్రాలలోను మంత్రి మండలులను పూర్తిగా పునర్ వ్యవస్థీకరించనూ లేదు" అని చెప్పారు.

ప్రస్తుత క్లిష్ట స్థితిని లాభపాటిగా వాడుకోవాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడం పొరపాటని శ్రీ హెగడే అన్నారు.

కృత్రిమ గర్భోత్పత్తి

'కృత్రిమ గర్భధారణ సప్తాహం' కార్యక్రమంక్రింద విజామాబాద్ తాలూకా దర్మారం గ్రామంలో నిన్న 'కృత్రిమ గర్భోత్పత్తి' శిబిరాన్ని గిరిరాజ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణ ప్రారంభించారు.

మనదేశం పాడిపంటలకు నిలయమని అందుకై క్షీణిస్తున్న మన వ్యవసాయ రంగ అభివృద్ధికై కృషి చేయాలని ఆయనకోరారు.

కార్యక్రమానికి కాంగ్రెస్ (ఇ) నాయకుడు శ్రీ గంజల పోసెట్టి అధ్యక్షత వహిస్తూ పశు గ్రాసం కొరకై ప్రతి గ్రామంలోనూ కొంతమేర భూమిని ఉంచాలని ఆయన సూచించారు.

సమావేశంలో డాక్టర్ దయాశంకర్, డాక్టర్ క్రిష్ణదాస, శ్రీ టి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

తాఖీలు

సంఖ్యతో నిమిత్తం అవసరంలేదు

ఆర్యా! షిప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు 1968 లో గల సెక్షన్ 40, 3వ ఉపసెక్షన్‌లో 6 మాసములుగాని, 120 రోజులుగాని పనిచేసిన కార్మికులకు గ్రాట్యుటీ నదుపాయం ఉండేది. కాని దురదృష్టవశాత్తు దీనిని సెంట్రల్ గ్రాట్యుటీ యాక్టు ప్రకారం 10 మంది కార్మికులు, 5 సంవత్సరములు పనిచేసిన కార్మికునికి ఈ నదుపాయం ఉండటంవలన పాత సెక్షన్‌ను రాష్ట్ర హైకోర్టు తీసివేసిన కారణంగా రాష్ట్రంలోని లక్షలాది కార్మికులకు నష్టం వాటిల్లినది. కావున 6 మాసములు పనిచేసిన ప్రతి కార్మికునికి సంఖ్యతో నిమిత్తం లేకుండా ఈ నదుపాయం కలుగజేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు నిర్ణయం తీసుకోవాలి.

కనీస వేతనాల పనిచేసే కార్మికులకు నిర్ణయించిన వేతనాలు ఈనాటి వరకు అమలు కావడంలేదు. కావున దీనిని అమలు పరుచుటకు లేబర్ ఆఫీసర్లను నియమించాలి.

కనీస వేతనాలలో పని చేస్తున్న కార్మికులకు బాంక్ చెక్‌ల ద్వారా వారి జీతాలను అందజేసినప్పుడు వారికి సక్రమంగా జీతాలు అందుటకు అవకాశం ఉంటుంది.

ఎన్. కనకరాజు, ప్రధాన కార్యదర్శి, బమ్మిలుపున్ హోటల్ వర్కర్స్ యూనియన్, 8—20—25, జాబిలీపురం, విశాఖ.

పనికిరాని సమస్యలు

ఆర్యా! ఈ పత్రికలో నడుస్తున్న 'పత్రిక పూరి సమస్యలు' అనే శీర్షికకు వస్తున్న సమస్యలు చాలా హాస్యాస్పదంగా ఉంటున్నాయి. ఉదాహరణకు—(1) మా వూరి జనాభా 3000 మరుగు దొడ్లు లేవు, (2) మా వూరి జనాభా 3000 మా వూరికి గ్రంథాలయం లేదు అనే సమస్యలను చాలామంది ఈ శీర్షికకు పంపటం జరిగింది. మరుగు దొడ్లులేని గ్రామాలు 99 శాతం వరకూ ఉన్నాయి. గ్రామాలకే కాదు పట్టణాలకే ఈ సౌకర్యం సరిగ్గా లేదు. ఇటువంటి సమస్యలను ఈ శీర్షికకు పంపవలదని నేను ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాను.

బజరంగ్‌లాల్, మామిడికుదురు, రాజోలు తాలూకా (తూ. గో.)

ధన్యవాదములు

ఆర్యా, సెప్టెంబరు 1 వ తేదీన ఆంధ్రపత్రికలో లేఖలు శీర్షికలో పడ్డ లేఖను చూచి, వెంటనే గడువు పొడిగించినందుకు నాగార్జున యూనివర్శిటీవారికి ప్రచురించిన మీకు నా ధన్యవాదములు.

యడ్ల లక్ష్మీపతి పెదకాకాని 522509

"దైవం శాబ్దిక రూపేణ"

ఆర్యా! ఆగస్టు 21 వ తేదీన మా మిత్రుడు శ్రీ నాగప్పగారు జైహింద్ శబ్దానికి చేసిన ఖండనకు జవాబుగా అనేకులు ఆక్రోశంతో వ్రాస్తున్నారు. ఏమైతే ఏమి ? నాగప్పగారు అదృష్టవంతులు. భగవంతుడు శబ్ద స్వరూపుడు. నాగప్పగారి తత్వానికి చక్కని శిక్షగా వారు హిందూ శబ్దమపై దండెత్తడమూ, ప్రతి ఖండనలు ద్వారా వారిపేరు ప్రసిద్ధికి వచ్చింది. ఆంధ్రపత్రిక దయవలన నాగప్పగారు ఆ హిందూ శబ్దానికి కృతజ్ఞులు కావాలి. తన్నుతాను ఎరుగనివారు ఇతరులనేమి ఆదేశిస్తారు ? నాగప్పగారు తమపేరు హైందవ శబ్దం అన్న మాటే మరచారు. ఆ పేరు హైందవేతర నామంకాదు గద? నాగప్పగారూ ! పేరు మీకు వచ్చిన పశ్చిమ రూపంచేసి, హిందువునుకానూ — నా పేరులో హిందూత్వం ఉన్నందున వెంటనే మార్చుకుంటున్నాను అని పత్రికా ప్రకటన చేయండి, వెంటనే అప్పుడు ఈ విమర్శించేవారు నోళ్లమూతలు పడతవి.

ఇంతకూ నాగప్పగారిని వేలుచూపిన యీ హిందూ భక్తులు తమ జవాబు లేఖలలో హిందూ శబ్దమునకు ఏ విశిష్ట ఉపపత్తులు చూపినట్లు ? వారు జండాకు ఆమాటన్నారు. సుబాసు అన్నాడు లోకం శబాసు అన్నది అనడమే కాని వారు ఆపదలోని ప్రాధాన్యత ఎంత వున్నది, ఏమి గ్రహించినది వ్రాయరేమి ? ఏమి సాధించినట్లు!? వీరి పుణ్యాన మా నాగప్ప పేరు అత్యంత వ్యాప్తమైనది కదా ?

వార్తా పత్రికలు వివిధుల అభిప్రాయాలు ప్రకటించేవి అంటారు. కాని వాస్తవంలో పత్రికాధిపతుల మతులకు సమ్మతము లైనవే వెలుగు చూస్తున్నవి. ఈ పత్రికా రహస్యం రచయితలు అందరికీ తెలుసును. అంటే పత్రిక వారికి సగం చాలు సమ్మతికరమే ఇలాంటి వ్రాతల ప్రకటనలు అనిపించదా ? వ్యక్తులకు కాక విషయానికి ప్రాధాన్యత ఈనాటి పత్రికలో పుష్కలము అవుగాక !

ఇక జవాబులు వ్రాసేవారికి మనవి. దర్దారాయుత్ర వక్తారః తత్రమవుపం మశోభితం కదా ? అలాంటి వ్రాతలు గుర్తించి ప్రచారం చేయకుండి కాగితాలు దండుగ. వ్యర్థులకు ప్రచారముమాత్రం నిజము.

గొట్టిముక్కల కృష్ణమూర్తి, జర్నలిస్టు గద్వాల.

మా స్త్రీ జాతికి రక్షణలేదా?

ఆర్యా, మన దేశంలో నిత్యం జరుగుతున్న దోపిడీలు, దవర్జన్యాలు, హత్యలు మానభంగాలు చూస్తుంటే "దేవు" యేమవుతుందో అన్న భీతితో భారత ప్రజలు, ముఖ్యంగా స్త్రీలు తమ మాన ప్రాణాలు గుప్పట్లో పెట్టుకొని భయాందోళనలతో బ్రతుకుతున్నారు. పల్లె స్త్రీలు పొలాలకు, పట్టణ స్త్రీలు బజారుకు వెళ్ళి సకాలంలో క్షేమంగా యిళ్ళకు తిరిగి వచ్చేదాక నమ్మకం లేదు. ఆడ మగ, అత్త మామ, తల్లి దండ్రి, సీతారాములు రాధాకృష్ణుడు మొ: పదాల వల్ల మన దేశంలో అనాదిగా స్త్రీకి యెంత గౌరవముందో విదిత మవుతుంది. అటువంటి మన పుణ్య భూమిలో గర్భిణి స్త్రీలను వివస్త్ర చేసి, నడి వీధిలో నడిపించడం, పసికందులు పశు ప్రవృత్తికి బలికావటం, అందులో ఒక ఉన్నత కుటుంబ మహిళ ప్రధానిగా కల మన దేశంలో పుట్టిన మేము, భారత స్త్రీలుగా చెప్పుకోటానికి సిగ్గుపడుతున్నాం. కరుడు కట్టిన కామాంధుల కబంధ హస్తాలకు బలి అయి పోయి, తమ జీవితాలు నాశనం చేసుకున్న అభాగినుల ఆర్తనాదాలు విన, మన భారత మాత సిగ్గుతో తలవంచుకుంటుంది. ధన, మాన ప్రాణాలను రక్షించ వలసిన రక్షకులే భక్షకు లవుతుంటే యిక, మా స్త్రీ జాతికి రక్షణ లేదా?

ఎం. వి. అజీజున్నిసాబేగం, ఇళ్లూరులు చిలకలూరి పేట (గుంటూరు) 522616

బ్రాహ్మణ సభలు

ఆర్యా, ఆంధ్రపత్రిక తే. 28.8.80 గురువారము సంచికలో గుంటూరు పట్టణములో జరిగిన బ్రాహ్మణ సభ వివరములు ప్రచురించినారు. వాటి సమావేశమునకు హాజరైన ప్రముఖులు రాష్ట్ర శాసన మండలి సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ, శాసన సభ్యులు శ్రీ గాదె వీరాంజనేయ శర్మ గారల ఉపన్యాసములలో తరతరాలుగా బ్రాహ్మణ జాతికి జరుగుతున్న అన్యాయాలు, యితర సాధక బాధకాలు కళ్లకు కట్టినట్లు తెలియపరిచినారు. యిలాగే పూర్వము హైద్రాబాద్‌లో ఒక సదస్సు జరిగి కొన్ని తీర్మానములు చేయటం జరిగింది. కాని కార్యరూపేణా వీనమంతయు ప్రగతి కనపడుట లేదు. యిలా ప్రాంతాల వారిగా పుష్కరాని కొకసారి సమావేశమై తీర్మానములు చేయుట వలన సమస్య పరిష్కారము జరుగదు. నిస్వార్థముగా క్రియారూపము ధరించాలంటే ట్రేడ్ యూనియన్‌ల పంథాలో గ్రామ స్థాయి మొదలు రాష్ట్ర స్థాయివరకు సంఘాలు విస్తరించి ప్రతిప్రాంతములోని కుటుంబాల వివరములు, ఆర్థిక పరిస్థితులలో కూడిన వివరణలు సేకరించాలి. తరచుగా సభ్యుల సమావేశములు జరిపి జనుల వుత్తేజితుల చేయాలి. యీ విషయములో ఆర్థిక వరవతి హోదా అధికారము గలిగిన వ్యక్తులు రాజకీయాల కతీతంగా సమైక్యంగా నిలిచి కార్య సాధనకు పూనుకోవాలి. ముఖ్యంగా మనది కులమత ప్రసక్తిలేని సామరస్య పూర్వకమైన రాజ్యాంగ విధానము. కాని భవిష్యత్తులో వ్యక్తి వేసే ప్రతి అడుగు జీవనోపాధికి ముందుకు సాగే ప్రతి ప్రయత్నమునకు యీ కులవ్యవస్థ గొడ్డలి పెట్టులా అడ్డగించుచున్నది.

బి. పట్టాభిరామయ్య, 22—161 బాలాజీనగర్, నెల్లూరు.

రైలు ప్రయాణంలో నా అనుభవాలు

ఆర్యా, నేనీ మధ్య భీమవరం వెళ్లవలసి, పెడన నుండి భీమవరంకు సరాసరి టికెట్టు కొని సాయంత్రం 8.30 గం. రైలుకు గుడివాడ వెళ్లాను. ఈ రైలు పెడననుండి సకాలంలో బయలుదేరింది గానీ మార్గ మధ్యంలో వడ్లమన్నాడు స్టేషనులో క్రాసింగుకని 50 నిమిషాలు నిలిచి పోయింది. అలదుచే గుడివాడ 50 ని. ఆలస్యంగా చేరింది. గుడివాడ నుండి భీమవరం వెళ్లే పూరీ ఎక్స్‌ప్రెస్ సకాలంలో వెళ్లడంమూలంగా రైలు లేక నా ప్రయాణం గుడివాడ నుండి రద్దు చేసుకో వలసి వచ్చింది. గుడివాడలో రైల్వే అధికారులను నా టికెట్టుకు గుడివాడనుండి భీమవరం వరకు రైల్వేవారికి చెల్లించిన పైకం యిప్పింపమని కోరితే అధికారు లెవ్వరూ సరియైన సమాధానం చెప్పలేక పోయారు. చివరకు ఈ సౌకర్యం పెద్ద స్టేషనులలో మాత్రమే వున్నదని చెప్పారు. ఇతర దేశాల్లో రైలుఆలస్యం అగుటవలన ప్రయాణికులకు కలిగే అసౌకర్యాలకు నష్ట పరిహారం చెల్లిస్తారు. మన దేశంలో రైలు ఆలస్యమైతే ప్రయాణికుడు తిరిగి బయలుదేరిన స్టేషనుకు చేరే ఏర్పాటుగానీ కనీసం శేషించిన ప్రయాణ ఛార్జి తిరిగి చెల్లించే ఏర్పాటు అన్నిస్టేషనులకు వర్తింప చేయడం గానీ చేయాలి. ఇవి ఏవీ కలిగిందలేనప్పుడు ప్రతి రైల్వే స్టేషనులో "రైలు ఆలస్యమవుతుంది జాగ్రత్త! మీ ప్రయాణానికి రైల్వే వారి బాధ్యత లేదు" అనే బోర్డు వ్రాయించ వలసిందిగా మనవి.

అడివి శివరావు, 11—48, చమ్మన గిరిపేట, మచిలీపట్నం. 521001.

పుష్కరాలు

ఆర్యా,ఆంధ్రపత్రికలో 3—9—80న "అస్తవ్యస్తంగా ఉంటున్న కృష్ణాపుష్కర పనులు" అనే శీర్షిక చదివి కీరం సంవత్సరము మా గోదావరి పుష్కరాలకు ఇక్కడ జరిగిన ఘోరాలను మీ దృష్టికి తెచ్చుచున్నాను.

[1] పుష్కరాలకు కొన్ని లక్షలు ఖర్చుచేసి ఘనంగా నిర్వాటు చేశారని చెప్పుకొనిన వాటిలో రాజమండ్రి రైల్వేస్టేషను నుండి పూరులోనికి వెళ్లే "రాజవీధి" రస్తా ఒకటే ఇంకా అంత్య పుష్కరాలు రాకుండానే ఇటీవల కురిసిన వర్షాలకు వేసిన తారురోడ్డు గోతులు పడిపోయి కంకర రాళ్లు కొట్టుకొని పోయి దారిని పోయేవారికి వాలాఇబ్బంది కల్గిస్తున్నది.

[2] రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నుండి వాహనాలుగాని పాదచారులు గాని వాడవస్తే పోవాలంటే వేరొక నరకములేదు. అంటే అతిశయోక్తికాదు. పీకల ద్వారా నీరు బ్రిడ్జి నలు మూలల నుంచి వచ్చి చేరుకొంటోంది. వానినీరు.

[3] పుష్కరాల పేరుతో మరుగు నీటిపారుదలకు 5 అడుగుల లోతు 4 అడుగుల వెడల్పులో పూరి నిండా సిమ్మెంటు కాలవలు కట్టించి, వాటిని మరుగు నీటితో నింపి, పవిత్ర గోదావరిలో కలపటానికి ఇచ్చగించక కాబోలు, ఆలాగే నీరు స్థంభింపజేసి, క్రుళ్లుపెట్టి, రోడ్లు మీదకు ప్రవహింప జేసి, చోద్యంచూస్తున్నారు పురపాలక సంఘంవారు. ఆ డ్రయినేజి కాలువల పైన మూతలు వేయించరాదా అంటే అడిలేదు.

పుష్కరాల కానుకగా ప్రజలు ఆ దుర్వాసనలు ఇంకా పీల్చుకొంటూనేఉన్నారు బ్యారెజి మీద లైట్లు దొంగలు ఎత్తుకుపోయి ఏనాడో అయింది ఇలాంటి, నాటు రకాల పనులకు ప్రజాద్రవ్య ఉపయోగించటం అని ఆడిగిన వారే లేరా అడుకునేవారు అసలేలేరా ! అన్ని బాధలను మవునముగా భరించటానికి అలవాటు పడిన భారతీయ ప్రజల గతి ఇంతేనా.

వైద్యుల సరస్వతి, 20/99 శంభునగర్, రాజమండ్రి.

స్వాతంత్ర్య సమర యోధులు

ఆర్యా, 31—8—80 న ఆంధ్ర పత్రిక లేఖలు శీర్షికలో ప్రచురితమైన గుర్రం వెంకటరెడ్డిగారి లేఖను చదివాను.

ఇంకనూ స్వాతంత్ర్య సమర యోధుల స్థితిగతులను గూర్చి విచారించే వారున్నారంటే ఎంతో హర్షదాయకమైంది. ఆయన వచించినట్లు, ఇంకనూ మిగిలియున్న స్వాతంత్ర్య సమర యోధులసంఖ్య స్వల్పం. వారికి, వారి భార్యలకిచ్చే నెలసరి రు. 200 పింఛను పెండ్లి కాని కుమార్తెలకిచ్చే వెలకు రు. 50 అయ్యే మొత్తం, సారీలా గవర్నమెంటు వారి మొత్తంలో కనీసం 10 శాతమైనా ఖర్చు అగుటలేదు.

కనుక వారికిచ్చే పెన్షను రు. 500 కు పెంచినా ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉండబోదు. మరి వారి సంతతికి, సంతతికిచ్చే విద్యార్థి ఉపకార వేతనాలు చాలా తక్కువలోయున్నవి. వారి బిడ్డలకు కనీసం కళాశాల ప్రవేశాలకు, ఉద్యోగ కల్పనలో 5శాతం రిజర్వేషన్లను కల్పిస్తే బాగుంటుంది ఈనాడు వారి కుటుంబాలను గూర్చి అక్కడక్కడా, గమనిస్తే చాలా అధ్వాన్న పరిస్థితిలో యున్నాయి.

ఆర్. గుణవర్ధన్, గంగమ్మగారిపల్లి, పెనుమూరు పోస్టు, [చిత్తూరు].

అరణ్య కాండ

యామినీల ఎద్దుకబ్బినవిధి

(6 వ సర్గ)

దుఃఖితో హి భవాన్
లోకాన్ తేజ సాయదిధక్ష్యతే
ఆర్తాః ప్రజానర వ్యాఘ్ర!
క్షయమాయాస్యంతి నిర్వ్యథమ్ 7

నీకు మానవ సహజంగా ఈ దుఃఖం వచ్చింది. దీనిని సహించలేక నువ్వు ఆగ్రహించి లోకాలను కాల్చబోతే లోకస్థులైన ప్రజలు ఆర్తులైపోయి సుఖశాంతులను పొందేది ఎక్కడ ?

లోక స్యాభివ వైక్లవ్యం
యాతిర్హ్యహుషాత్మజః
గతస్తత్క్షణ సాలోక్య మన
యస్తం తమ స్స్పృశన్ 8

నహుషుని కొడుకు యయాతి పుణ్యఫలముగా అమరావతికి చేరి ఇంద్రునితో ముఖాముఖి సంభాషించే ధన్యుడయినా అజ్ఞానం, అవివేకి, కారణముగా స్వర్గ భ్రష్టుడై పొందవలసి వచ్చింది. ఈరాటి ఎగుడు దిగుళ్లు లోక స్వభావముగా తీసుకొని వోర్పుగా నేర్పుగా ముందుకి సాగిపోవాలి.

నహుషర్షేర్వసిష్ట స్సుతయః
పితుర్నః పురోహితః
అహ్నో పుత్ర శతం జజ్ఞే
తత్రైవాస్య పునర్హతమ్ 9

ఆగతానాగతాలు తెలిసే మహోత్ముడు మన నాయనకి పురోహితుడు వసిష్ట మహర్షి. తొలినాడు నూర్గురు కొడుకులు పుట్టారనే సంతోషం అనుభవించాడు. మలినాడు విశ్వామిత్రుని కోపాగ్నికి నూర్గురూ దగ్ధులయారని తెలిసి దుఃఖమగ్నుడయాడు. సుఖానంతరం దుఃఖం దుఃఖానంతరం సుఖం మానవ జీవితాలకు సహజాలు. పర్వజ్ఞుడవు నువ్వు వీటికి దుఃఖించడం తగునా ?

యావేయం - జగతాం మాతా
దేవీ లోక సమ్కృతా
అస్యాశ్చలనం భూమేః
దృశ్యతే సత్య సంశ్రవ 9

సత్యపాలకా ! జగన్మాత, లోకపూజిత, భూదేవి ఒక్కొక్కప్పుడు ఆకస్మికంగా కంపిస్తుంది. ఏమిటీ దుర్దశ ? అన్ని జీవులనూ తనలో ధరించే భరించే తల్లి వోర్పుకీ, సహనశీలతకూ ఫలమా లుంది? ఇప్పుడు నేను నీకేదో క్రొత్త బోధచేస్తున్నానని అనుకోకు. ఇదంతా మునుపు నువ్వు నాకు బోధించినదే...

(సశేషం)

మాడూరి సమస్య

ఈ క్రింది 'మా వూరి సమస్య'పంపిన వారందరికి ఒక నెలంతా పాటు ఆంధ్ర పత్రిక వంపుతాము. సౌకర్యాన్నిబట్టి నిజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లో ఏదో ఒకట్ట వంపబడ్డాయి. ఈ సమస్యలు కార్టూనిస్టులకు మాత్రమే ప్రాపించవలసి వస్తుంది.

అయినవిల్లి

8000 జనాభాకు మా వూరిలో గ్రంథాలయం లేదు.

పెద్దింటి నాగేశ్వరరావు, పెద్ది గోపాలాచార్యులు కుమారుడు, అయినవిల్లి, అమలాపురం తాలూకా (తూ. గో.)

మల్లాపురం

కరెంటు వచ్చి రెండు సంవత్సరాలయినా మా వూరి దీపాలు వెలగటంలేదు.

ఎస్. తిరుపతిస్వామి, మలాపురం, కరీంనగర్)—505416.

నవాబుపేట

మా వూరిలో కరెంటు లేదు.

ఎస్. అన్వర్‌బాషా, నవాబుపేట, నల్గొండ జిల్లా, కదిరి తాలూకా (అనంతపురం)

దినఫలం

16-9-80 మంగళవారం

శక సం. 1902 భాద్రపదం—24

మేషం : ఇటీవల వ్యాపార విషయంలో మీరు గావించిన మార్పులు లాభదాయకాలు, అనుకూల ఫలదాయకాలు, వ్యాపారం గాని, ఉద్యోగంగాని హాయిగా సాగిపోతుంది. గౌరవం కూడ సంభవమే.

వృషభం : రాశికి ఐదింట స్థితులైన గ్రహాల మూలంగా, శుభకార్యాలలో అనుకూలత చెప్పదగియున్నది. ప్రయోజనకర పరిచయాలు ఏర్పడనున్నవి. ఆదాయం అవ్యయత్నంగా చెప్పవచ్చు.

మిథునం : వ్యాపారం బాగా సాగిపోతుంది, అయినా క్రయవిక్రయాలలో యిబ్బంది రాగలదు. ఒకవేళలాభం రాగల విషయాలలో సామాన్య ఫలితమే అందుగలదు. క్రీడారంగంలో కొంత ఆనుకూలతగలదు.

కర్కాటకం : రాశికి మూడింట గల శని సత్ప్రవర్తన మివ్వగలదినం నూతన విషయాలు తెలిసికోగలరు, మూతన మిత్రుల సంపాలను పాటించదగినదినం. క్రితం అవకారం చేస్తినవారు ఉపకారులుగాగలరు.

సింహం : ఆరోగ్యలోపం కనిపిస్తుంది. అవసరాలకు ధనం లభిస్తుంది. వ్యాపారం సామాన్యంగా జరుగుతుంది. ప్రయత్నించినపని సానుకూలమవుతుందన వీలులేదు. మానసికంగా పెద్దగా బాగుంటుందన వీలులేదు.

కన్య : ఉద్యోగంలో జాగ్రత్త అవసరమని హెచ్చరిక శ్రద్ధాసక్తులు లోపించే దినం. వ్యాపార వృత్తులు సామాన్యంగా ఉంటాయి. కళారంగంలో, తాపత్రయమేగాని ఫలితం లభ్యపడని దినం.

తుల : దినఫలం ఉత్తమం రాబించే మార్గమున్నది. క్రయవిక్రయాలలో లబ్ధి గలదు. వ్యాపార వృత్తులు సుకరంగా సాగిపోతాయి. చాల విధాల అనుకూలతగలదు, కృషి లోపం రాకుండాని చెప్పదగిన దినం.

వృశ్చికం : మిత్రుల మూలముననో, వ్యాపార సంబంధముననో, వ్యవహారమూలంగానో చిక్కులుండగలవు. అధికారులవలన యిబ్బందులుండగలవు. అనవసరంగా కష్టపడలో చిక్కుకొనవద్దు.

ధనుస్సు : మీకు బాగా అనుకూలించే కార్యక్రమం ఉంటుంది. చాల మంది సహాయం అర్థింపనున్నారు. సహాయం అందుకొంటారు. డబ్బు సమయానికి అందే మార్గమున్నది. ప్రయత్నించండి.

మకరం : గౌరవ పదివియో, సన్మాన కార్యక్రమమో, మీకు లభించనున్నది. వెనుక ముందు చూసి కార్యక్రమంలో జోక్యం కలుగజేసికోవాలి. వ్యాపారం సామాన్యం. క్రీడారంగంలో అవకాశాలుంటాయి.

కుంభం : భారీ వ్యాపారం బాగా సాగుతుందన వీలులేదు. అష్టమరాశి స్థిత గ్రహాల అనుకూల ఫలితా లివ్వవు క్రయవిక్రయాలలో యిబ్బందు లుండగలవు. పెద్దగా లాభించే దినంగాదు.

మీనం : సహాయం చేయగల మిత్రులుంటారు. బంధు సహాయం కూడ మీకు లభ్యం. నూతన విషయాలు తెలిసికొంటారు. సత్కార్యావరణ చెప్పదగినది. క్రీడావనిలో కొందరకు మేలుగలదినం.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

హైదరాబాదుటి.వి.

16-9-80 మంగళవారం

'మనము-మన అటవీ సంపద' టి.వి. సుబ్బారావుతో ఇంటర్వ్యూ, ఆరోగ్యమే మహాభాగ్యం, జానపద విహారిని —'భూకైలాస్' హరికథ, వార్తాదర్శిని, గజల్స్.

డా. ఎం. ఆర్. డీన్ మృతి

విశాఖపట్నం, సెప్టెంబరు 15: మాజీ శాసనసభ్యుడు, విశాఖ జిల్లా వకీల్ బోర్డు అధ్యక్షుడు డా. ఎం. ఆర్. డీన్ నిన్న ఉదయం చనిపోయారు.

డా. డీన్ మృతికి సమ్యమంత్రి డా. చెన్నారెడ్డి తమ ప్రగాఢ సంతాపాన్ని వెల్లడించారు.

రాజధాని వార్తలు

వై. ఎం. సి. ఏ. వద్ద గణపతి ఉత్సవం

సికింద్రాబాద్ వై. ఎం. సి. ఏ. వద్ద ఈ సంవత్సరం కూడా భాగ్యనగరాన వినాయక చవితి ఉత్సవాలను ఆదర్శ లారీ యజమానులు, సహకార సంఘం వారు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా భజనలు హరికథలు, ఆధ్యాత్మిక ప్రవచనాల వంటివి నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజున పుష్పగిరి పీఠాధిపతి శ్రీ నరసింహా భారతిస్వామి ప్రాణ ప్రతిష్ఠ పూజను నిర్వహించారు.

భావె జన్మ

యువకులకన్నా వృద్ధులే హెచ్చు!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: ప్రపంచంలో వయోవృద్ధుల సంఖ్య ఇంతక్రితం కన్నా పెరిగిపోయింది. ఆరోగ్య సర్వీసులు మెరుగుపరచడం, ఇతర సౌకర్యాల కల్పించడంవల్ల రెండు వేల నాటికి ప్రపంచంలో 60 సంవత్సరాల వయస్సు పైబడినవారి సంఖ్య 60 కోట్లకు చేరుకుంటుందనీ, 1960తో 20 కోట్లుకాగా 1970 నాటికి 30 కోట్ల వరకు చేరుకుంటుందనీ తెలిసింది.

ప్రపంచం వివిధ ప్రాంతాలలో యువకులకన్నా వృద్ధులే ఎక్కువగా కానవస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అతి చురుకుగా జరుగుతున్న సాంఘిక, ఆర్థిక పరివర్తనవల్ల సాంప్రదాయరీతులను అనుసరిస్తున్నప్పటికీ భారీ సంఖ్యలో వృద్ధులుండడం గమనార్హం.

ప్రపంచ వివిధ ప్రదేశాల వృద్ధుల జీవన రహస్యానికి సంబంధించిన ప్రశ్నలపై యోచించడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1982 వియన్నా (ఆస్ట్రియా)లో ఒక సమావేశం జరుగనున్నది.

సమావేశంలో వివిధ దేశాల ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల, సాముదాయిక సంస్థలు, వృద్ధులు పాల్గొంటారు.

వృద్ధాప్యపు ప్రభావితం చేయడానికి గల కారణాలను, వృద్ధులు సమాయం చేయడానికి అంతర్జాతీయ సమితి, ఇతర అంతర్జాతీయ సంస్థల పాత్ర గురించి సమావేశంలో చర్చిస్తారు.

సమావేశం ఏర్పాట్లకై 23 దేశాలకు చెందిన ఒక కమిటీని రూపొందించారు. సమావేశానికిముందు కమిటీ 1981, 1982 లో సమావేశమయి ఏర్పాట్లనుగురించి చర్చిస్తుంది. (హి.స.)

ప్రధాని ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దేశంలో జాతీయత అంటే అర్థం ఏమిటి? అల్పసంఖ్యాకుల సంక్షేమానికి భిన్నమైంది కాబోదు.

ప్రశ్న : శాంతిభద్రతలు మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

సమాధానం : శాంతిభద్రతలు తప్పకుండా మెరుగు పడతాయి. దురదృష్టవశాత్తు వివిధ వర్గాల వారు అశాంతిని రెచ్చగొడుతున్నారు. దీనివల్ల తాము లాభపడగలమన్న అపోహ వారికి ఉంది. అయితే అది శాశ్వతమైన లాభం కాబోదు. తాత్కాలికంగా లాభం పొందితే పొందవచ్చు.

ప్రభుత్వం చేసే తప్పులను ప్రతిపక్షాలు తప్పకుండా వేలెత్తి చూపవచ్చు. వారి ప్రయోజనం పొందవచ్చు. అయితే దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వారు సమస్యలను వాడుకోరాదు. ఉదాహరణకు బాగ్పట్ సంఘటనే తీసుకోండి. అక్కడ దీనిపై జరిగే ఆందోళన వల్ల సాధించేది ఏముంటుంది? హరిజనులకు దీనివల్ల హాని కలిగింది. కొద్దిరోజుల క్రితం హరిజనులు కొందరు నన్ను కలిశారు. వారి ఆడవారు పొలాలకు పోలేకపోతున్నారని చెప్పారు. ఇంతగా వేధించే కంటే తమని కాల్చి పారేయమని వారికి చెప్పండి అని నాతో అన్నారు.

ప్రశ్న : ప్రతిపక్షాలు సహకరించడం లేదని అనుకుంటున్నారా?

శ్రీమతి గాంధి : వారేనాడూ సహకరించింది లేదు. ప్రతిపక్షాలన్నీ అని అనడంలేదు. వాటిలో కొందరు వ్యక్తులు, వర్గాలు ఉన్నాయి. వర్గ పోరాటం వల్ల ప్రయోజనం లేదని వారు గుర్తించాలి.

ప్రశ్న : రాజకీయాలలో ప్రవేశించే విషయమై శ్రీ రాజీవ్‌గాంధి ఏ నిర్ణయానికి వచ్చారు ?

సమాధానం : నిర్ణయానికి రావలసిందివాడు.

ప్రశ్న : ఆయనకు మీరిచ్చిన సలహా ఏమిటి?

శ్రీమతి గాంధి: నా పిల్లలకు నేను ఎప్పుడూ సలహా ఇచ్చింది లేదు. వా మోత్తరుగానే వారు పరిస్థితిని అంచనా వేసి నిర్ణయాలు తీసుకుంటారు.

ప్రశ్న : రాజకీయాలలో ప్రవేశించమని పార్లమెంటు సభ్యులు, తదితరులు ఎందరో ఆయనను అర్థించారు కదా ?

శ్రీమతి గాంధి : అంతమాత్రాన జరిగేదేమీ లేదు. మమ్మల్నను ప్రజలు పొగిడినా విమర్శించినా పరిస్థితిని అంచనా వేసి మేము నిర్ణయాలు చేస్తాం.

ప్రశ్న : ఎన్నో ఆహ్వానాలు అందినా ఇంతవరకూ మీరు ఏ విదేశాన్నీ దర్శించలేదేమి ?

శ్రీమతి గాంధి : అధికారంలో లేనప్పుడు కూడా ఇలాంటి ఆహ్వానాలు నాకు చాలా అందాయి. అయితే పాస్‌పోర్ట్ లేదు.

అన్నాదురై 72 వ జయంతి

మద్రాసు, సెప్టెంబరు 15: కీ. శే. సి. ఎన్. అన్నాదురై 72వ జయంతి ఉత్సవాన్ని తమిళనాడులో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

హామోలిన్ వేరుసెనగ నూనె వ్యాపారం ముందకొడి

మద్రాసు, సెప్టెంబరు 16: దక్షిణార్కాట్ జిల్లాలోని తిరుకోయిలూరు, వృద్ధాచలం, కొల్లకురిచి, విల్లుపురం, కడలూరులకు ఉత్తరార్కాటుజిల్లాలోని తిరువణ్ణామలైకు వేరుసెనగ కొత్త పంట గణనీయంగా వచ్చినట్లు వార్తలొచ్చాయి. రోజుకు 160—170 టన్నుల వరకు వచ్చినట్లు వర్కాధరలు 80 కేజీల బస్తా రు. 350 నుండి రు. 355ల వరకు నిలకడగా ఉన్నట్లు తెలియవచ్చింది.

సంక్రాంతి రోజులొచ్చినా వేరుశనగ నూనె వ్యాపారం స్తబ్ధుగా ఉంది. విల్లర వ్యాపారాలు మాత్రమే జరిగాయి. పీనట్ వేరుశనగ తొలి పంట రాకడ ఆరంభం కావడంతో రామనాథపురం వారాలలో నూనె ఉత్పత్తి పెరుగుతుందని గానుక పారిశ్రామికులు, వ్యాపారులు నూనె అమ్మడానికి చొరవ తీసుకుంటారని ఆశింపబడుతోంది.

వేరుశనగ నూనె సోమవారం క్వింటాలు రు. 1015లు పలికింది గాని కొనుగోలుదారులు ముందుకు రాలేదు. మంగళవారం అమ్మకందారులు రు. 1010 లకు తగ్గించిన మీదట 15 క్వింటాలు మాత్రం చేతులు మారింది. బుధవారం రు. 1000ల ధర మీద 40 క్వింటాళ్లు అమ్ముడుపోయింది. గురువారం మళ్లీ రు. 1010కి పెరిగింది. 29 క్వింటాళ్లు అమ్ముడయి పోయింది. శుక్రవారం రు. 1010 ఉంది. శనివారం వినాయకచవితి పండుగకు విపణికి సెలవు.

హామోలిన్ వ్యాపారం కూడా ఈ వారం మందంగా ఉంది. ఒక పెద్ద దిగుమతి వ్యాపారి వద్ద మినహా దిగుమతి వ్యాపారు లెవ్వరి వద్ద నిల్వలేదు. కార్డు మీద కె.జి. రు.8.25 ధరకు నగరంలో వినియోగదార్లకు క్రమముగా హామోలిన్ అందుతున్నందున నిల్వదారుల వల్ల ఎక్కువ ధరకు కొనడానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. హామోలిన్ ధర డ్రమ్ముతో క్వింటాలు రు. 1040 నుండి రు. 1045 వరకు (పన్నులదనం) ఉంది.

కొబ్బరినూనె 16.5 కె.జి.ల టిన్నుతో సహా ఈ వారం రు. 320 లకు పెరిగింది. అంటే రు. 2 లు పెరుగుదల. నువ్వుల నూనె కూడా క్వింటాలుకు రు. 3 లు పెరిగింది. క్వింటాలు రు. 915 లు (పన్నులదనం)

వేరుశనగపిండి 70 కె.జి.ల బస్తా రు.99ల ధర వద్ద నిలకడగా ఉంది.

మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబరు 16 : గత వారం మార్కెటు ధరలు ఈక్రింది విధంగా వున్నాయి.

బియ్యం		
మొదటిరకం(నెల్లూరు)	75కె.జి	200.210
రెండవ రకం		185—190
జయ క్వింటాల్	రు.	200—210
పొన్ని 75 కె.జి.	రు.	200—205
ఐ. ఆర్. 20	రు.	170
ఆంధ్ర ముసోరి	రు.	230—250
చిల్లర		2.50—3.00
ఉప్పుడు బియ్యం		
పొన్ని 75 కె.జి.	రు.	200—205
ఐ. ఆర్. 20	రు.	170—175
కార్	రు.	165—170
చిల్లర	రు.	2·30—2.75
ముతక ధాన్యాలు		
సజ్జ క్వింటాలు	రు.	102
జొన్న క్వింటాలు	రు.	113—115
రాగి క్వింటాలు		135
శనగలు క్వింటాలు	రు.	365—370
శనగపప్పు క్వింటాలు	రు.	415—428
చిల్లరధర కిలో	రు.	4.40
బఠాని క్వింటాలు	రు.	360—370
కందులు క్వింటాలు	రు.	290—300
కందిపప్పు 90 కి.	రు.	315—485
చిల్లరధర కిలో	రు.	4.40—5.00
మినుములు క్వింటాలు	రు.	280—290
మినపప్పు 90 కెజి.	రు.	285—335
చిల్లరధర కిలో	రు.	4.00
పెసలు క్వింటాల్(వరంగల్)		300
పెసరపప్పు 90కి.	రు.	365—400
చిల్లర ధర కిలో	రు.	5.00—5.25
మిరప రాంనాడ్ క్వింటాలు		
కొత్తవి	రు.	480—580
పాత	రు.	420—490
చిల్లరధర కె.జి.	రు.	6.00—6.50
ధనియాలు (గుంటూరు)క్వింటాలు		450—500
గుంతకల్లు	రు.	400—430
చిల్లరధర కిలో	రు.	4.80—5.20
వెల్లుల్లి క్వింటాలు(పెద్దవి)	రు.	180—200
చిన్నవి	రు.	110—130
చిల్లరధర కిలో	రు.	3.00—3.60
చింతపండు క్వింటాలు		
1979 ప్రత్యేక శ్రేణి		560—570
1వ రకం		500—520
రెండవరకం		450—470
మూడవరకం		400—420
నాలుగవరకం		300—350
1980 ప్రత్యేక శ్రేణి		800—900
1వ రకం		700—800
2వ రకం		650—700
చిల్లరధర కె.జి.		7.00—9.00
బెల్లం క్వింటాలు ప్రత్యేక రకం	రు.	500—520
మొదటి రకం	రు.	470—485
రెండవరకం	రు.	420—450
చిల్లర ధర	రు.	4.40—5.30
కుంకుడు కాయలు క్వింటాలు		
కొత్తవి 1వ రకం		580—600
సాధారణం		500—520
చిల్లర కిలో	రు.	6.50—7.00
పసుపు క్వింటాలు సేలం	రు.	320—330
ఈరోడ్	రు.	220—230
చిల్లరధర కె.జి.	రు.	6.00

హైదరాబాదు మార్కెట్ ధరలు

హైదరాబాదు, సెప్టెంబరు 15: హైదరాబాదు మార్కెట్‌లో నేటి ధరలు ఈ విధంగా వున్నాయి.

బియ్యం		
సాంబారు(కొత్తవి)1వ రకం	రు.	260.00
,, (కొత్తవి) 2వ రకం	రు.	225.00
గోధుమలు		
బన్సీ	రు.	215.00
పర్వతి	రు.	187.00
జొన్నలు		
పచ్చవి	రు.	99.00
తెల్లవి	రు.	148.0
సుక్కజొన్న (లోకల్)	రు.	165.00
రాగులు	రు.	95.00
సజ్జలు	రు.	120·00
కందులు	రు.	280.00
పెసలు	రు.	300.00
శనగలు	రు.	350.00
ఉలవలు	రు.	130.00
ఆముదాలు	రు.	265.00
నువ్వులు	రు.	610.00
మర్చి సేలంరకం	రు.	550.00
పాట్నారకం	రు.	430.00
పసుపుకొమ్ములు పాట్నారకం		300.00
పొడుగు రకం	రు.	235.00
ఉల్లిపాయలు	రు.	48.00
పనీరాలు	రు.	350.00
చింతపండు	రు.	850.00
బెల్లం :		
అనకాపల్లి రకం	రు.	490.00
మెదక్	రు.	430.00
మిరాలంపండి		
ఆలుగడ్డలు	రు.	15.50
టమోటాలు	రు.	5.50
బెండకాయలు	రు.	15.00
వంకాయలు	రు.	15.00
పచ్చిమిర్చి	రు.	9.00
పచ్చి మండి		
టమాటాలు		2·50
బెండకాయలు		15·00
వంకాయలు	రు.	13.00
పచ్చిమిర్చి	రు.	9.00
హస్సాంగంజి (మొండా మార్కెటు)		
ఆలుగడ్డలు	రు.	15.00
టమోటాలు	రు.	8.00
బెండకాయలు	రు.	15.00
వంకాయలు	రు.	15.00
పచ్చిమిర్చి	రు.	10.00
అరటిపళ్ళు పచ్చవి డజన్	రు.	15.00
ఫిల్మ్స్ నూటికి		
రాయల్ డెలిషియస్	రు.	95.00
రెడ్ గోల్డన్	రు.	50.00
రాయల్ సీడ్లా	రు.	50.00

మానభంగం ప్రయత్నానికి తగిన శాస్తి

వారణాసి, సెప్టెంబరు 15: మానభంగాలు జరిపే రాక్షస ప్రవృత్తిని అరికట్టడానికి వారణాశి సమీపంలోని దాల్మండీ ప్రజలొక పని చేశారు.

ఆ వూళ్లో వో వ్యాపారున్నాడు. వారోజుని దగ్గిరకి వో ఒడిశా బాలిక వచ్చింది కోడిగుడ్లు కొనుక్కోడానికి. ఆ పాప బుగ్గల పొగరు చూస్తే అలగా ఉసి మానభంగం చెయ్యబుద్ధి వేసింది! అభం శుభం నెరుగని ఆపాపని ఆ మాట్లాడ్డం మాటా చెప్పి బలవంతం చెయ్యడం మొదలుపెట్టాడు. ఆ పాప కేకలు పెట్టేసరికి జనం పోగయ్యారు. తిరుగులేని సాక్ష్యంతో అతను దొరికిపోయాడు.

గుండెపడిన పురజనులు అతని ఒళ్లంతా నల్లరంగు పులిమి గాడిద నెక్కించి వూరేగించారు.

పోలీసులు ఆ దుకాణదార్లిద్దర్నీ అరెస్టుచేసి, చేరవలసిచోటుకి చేర్చారు.

ఆసియాలోఏటా పదోవంతు జనాభాకు అంగవైకల్యం

బాంగ్‌కాక్, సెప్టెంబరు 15: ఆసియా, పసిఫిక్ సుదూరసముద్రప్రాంత దేశాల జనాభాలో 10 వ వంతు మంది ఏదో ఒకవిధంగా అంగవైకల్యానికి లోనయ్యారని ఐక్యరాజ్యసమితి నివేదికలో తెలియజేయబడింది.

ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలోనే 22.3 కోట్ల మంది అంగవికలురు వున్నారని నివేదికలో పేర్కొనబడింది.

ఏటా ఇళ్లలో జరిగే 2 కోట్ల ప్రమాదాలలో 110000 మంది శాశ్వతరంగా వికలాంగులవుతున్నారని, రోడ్డు ప్రమాదాలలో కోటిమంది గాయపడుతున్నారని, మరో 2 కోట్ల మంది వ్యాధులతో వికలాంగులవుతున్నారని, 2 వ్వర లక్షల మంది పిల్లలు లంపటపడుతున్నారని, యుద్ధాలు వారి ఆహారంలో విటమిన్‌లు లోపించినవి నివేదికలో వివరించబడింది.

జనతా యువమోర్చా పోరాట హెచ్చరిక

హైదరాబాదు, సెప్టెంబరు 15: శ్రీ రాజీవ్ గాంధిని రాజకీయాలలో ప్రవేశపెట్టి, వారసత్వపు పరిపాటిని సాగించాలనే ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దుష్ప్రయత్నానికి వ్యతిరేకంగా జనతా యువమోర్చా మాత్రమే పోరాటం సాగించగలదని ఈ మోర్చా నాయకుడు శ్రీ రాజనరసింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యువమోర్చా కార్యకర్తలు, యువకుల సమస్యల పరిష్కారానికై ఏర్పడిన సంస్థ అని ఆయన ఆ ప్రకటనలో అన్నారు. (హి.వ.)

యువకులకన్నా వృద్ధులే హెచ్చు!

పెండ్లికి ముందు - తర్వాత

వ్యక్తిగతమైన రోగములకు శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యువ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును. 30 సం. అనుభవంగల భారతప్రభుత్వస్పెషలిస్ట్

Dr. RAI (Govt. Reg.d)

సమయం 4 గం. 8 గం. మంది 1గం కరకు, సా. 4 గం. మంది రా 9.30గం. వరకు ఆదివారము పెలవు లేదు. ఫోన్: 74658

రాయ్ మెడికల్ హాల్

సెంట్ మేరీస్‌రోడ్, వినోహార్‌టాకీస్‌పక్కగా సికింద్రాబాద్ — ఫోన్ : 76795.

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లి

భారత ప్రభుత్వ సంస్థ

నైవేలి—607 801. తమిళనాడు.

మైన్స్ సబ్-స్టోర్సు, నైవేలి-607802 యొక్క డిస్పోసల్ యార్డ్‌వద్ద 29-9-1980 తేదీన బహిరంగ వేలములో అమ్మకం.

ఈ క్రింది అరుదైనవి అమ్మకమునకు మైన్స్ సబ్ స్టోర్స్ యొక్క డిస్పోసల్ యార్డువద్ద 29—9—1980 తేదీన బహిరంగ వేలము జరుగును.

అల్సేషిక్ ట్రైయాక్సైడ్	—	114.000 టన్నులు
అల్కాజిడ్ రై	—	11.000 టన్నులు
సెల్లైట్	—	9.000 టన్నులు
లక్స్ మాస్	—	8,000 టన్నులు
విధార్జ పొడరు	—	8,000 టన్నులు
ఉపయోగించని స్పేర్సుతో హైడ్రాలిక్ యూస్ ప్లాంట్	—	1 నం.
రేలాండ్ లారీలు	—	2 నం.
బెంజ్ లారీలు	—	2 నం.
బెంజివాటర్ లారీలు	—	3 నం.
బ్లాస్ట్ హోల్ డ్రిల్లింగ్ మెషిన్	—	2 నం.
ఉపయోగించని స్పేర్సుతో BEML కొమాట్సు డోజర్సు	—	2 నం.
ఎయిర్ కంప్రెసర్స్	—	3 నం.
వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్స్/జనరేటర్స్)	—	12 నం.
ఎం.ఎస్. స్క్రాప్	—	600.000టన్నులు (సుమారు)
మెంగనీస్ స్టీలు స్క్రాప్	—	130.000 టన్నులు
కేబుల్ స్క్రాప్	—	45.000 టన్నులు
కన్వేయర్ బెల్టు & బెల్టు స్క్రాప్	—	45.000 టన్నులు
205 లీటర్ల బారెల్స్‌లో వేస్ట్ ఆయిల్	—	351 బారెల్స్

5 హెచ్. పి. వంపులు, వివిధ యూనిట్లు స్క్రాప్, 205 లీటర్ల ఖాళీ బారెల్స్, టి&పి స్క్రాప్ వగయిరాంతో లాంటర ఆయిల్‌పోలు

పైటమోలకు సంబంధించి అమ్మకపు షరతులు, ఇతర వివరములనుమీరు ఆక్షన్ నోట్సు మైన్స్ సూపరింటెండెంట్, 164, తంబుచెట్టి వీధి, మద్రాసు—600 001 వారి నుండి పొందగలరు. ఎస్టిమేటులు డిస్పోసల్ స్టోర్స్ వద్ద చేరవలసిన సమయము పని రోజులలో ఉ. 9 గం.ల నుండి సా. 5 గంటల మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

చీఫ్ మార్కెటింగ్ మేనేజరు,

పుష్కలమయిన పంటలకు నైవేలి యూరియా

లీ కో స్పూలకు & పరిశ్రమలకు ప్రత్యేకపు పంట తెరకు

క్యాన్సర్ వ్యాధిని కూడా నయముచేయవచ్చు

వ్యాధి నిర్ణయము..... క్లినికల్, బయోకెమికల్, పెథాలాజికల్, బాక్టీరియాలజీ, ఇసిజి, ఎక్స్-రే మరియు బ్లడ్ బ్యాంక్ వసతులు కలవు.

శస్త్ర చికిత్సలు..... అధునాతన శస్త్ర చికిత్సలకు, యంత్రములతో ఆపరేషన్ థియేటర్ కలదు.

కేన్సర్ ప్రత్యేక చికిత్సలు. ఎక్స్‌రే బజ (కేన్సర్ క్యూర్ మందు) 4 గ్రుపులవారి రక్తములు ఎల్లవేళలా దొరకును.

రీ హెబిలిటేషన్ సెంటర్.... కన్సల్టింగ్, సర్జన్, ఫిజీషియన్స్ రేడియాలజిస్ట్ మరియు పైథాలజిస్ట్‌ల సహకారములు కలవు

గమనిక: రేడియమ్, కోబాల్ట్, చికిత్సల తర్వాత (మొదటి దశలలో) ఎక్స్‌రే బజ కోర్సు కొనసాగించిన కాలికి కేన్సర్ మరల తిరగ చెట్టదు. కరెంటు తర్వాత కూడా తప్పనిసరిగా చికిత్స చేయించుకోవాలి. కనుక అశ్రద్ధ చేయక వెంటనే పద్మనత్‌గా గాని పోస్టు జ్వరాగాని మమ్ము సంప్రదించండి!

Sound Back

డా॥ ఆర్.యస్.రావ్ M.B.B.S.

ఇండియన్ కేన్సర్ రీసర్చ్ సెంటర్ ఆఫ్ ఫిజీషియన్ (రిజిస్టర్డ్ 37721)

4-1-13, 14, 15, దేవరకొండ సెంటర్, రాజమండ్రి-533 103

*గోదావరి సేలింగ్ సిండికేట్ వారి సౌజన్యంతో

స్పేన్స్ టైర్ & రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్,

13/90, పోతినీవీధి, విజయవాడ - 520001.

ప్రకటన

విజయవాడలో లోగడ మా బ్రాంచి మేనేజరుగా ఉన్న శ్రీ ఎస్. శ్రీరాములు తేది 14జులై 1980నుంచి మా సర్వీసులో లేరు. వారికి మా కంపెనీ తరపున ఏ విధంగానూ ప్రాతినిధ్యం లేనందున మా ఖాతాదారులను వారితో ఎట్టి లావాదేవీ వ్యవహారము జరుపవద్దని తెలియజేస్తున్నాము.

పర్ స్పేన్స్ టైర్ & రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్,

కె. ఎస్. మణి, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, ఆపరేషన్స్

ఖైతాన్ ఫాన్స్

రూ. 40/- తగ్గింపు

Khaitan fans

చాలా చౌక!

ఆలోచించవద్దు... ఈరోజే కొనండి.

అట్లాస్

సైకిళ్లు 102 కఠినమైన క్వాలిటీ కంట్రోల్ పరీక్షల ద్వారా పరిశీలించబడుతాయి.

అట్లాస్ అన్ని విధాలా నాణ్యమైన సైకిలు. నాణ్యతకు సంబంధించి మేము రాజీ పడేది లేదు. దీని కారణంగానే అట్లాస్ సైకిళ్లు భారతదేశంలో కోట్లాది ప్రజలచేతను మరియు ప్రపంచమంతటా 65 కంటే ఎక్కువ దేశాలచే ఎంపిక చేయబడుచున్నవి.

ప్రతి ఒక్క అట్లాస్ సైకిలు ముడి సామగ్రి - ఎన్నిక దశ మొదలుకుని క్రమమైన, కఠినమైన క్వాలిటీ కంట్రోలు పరీక్షల ద్వారా పరిశీలింపబడుతుంది. ఇది నిరంతరం జరిగే పద్ధతి.

అట్లాస్ సైకిలు మీకు వారాల తరబడి, నెలల తరబడి, సంవత్సరాల తరబడి ఏ ఇబ్బందీ కలుగజేయకుండా వుండే విధంగా రూపొందించ బడినది.

అట్లాస్‌నే కొనండి. ఎందుకంటే, మీరు ఇంత కంటే మంచిది మరొకటి కొనలేరు.



అట్లాస్

ఒక కోటి సైకిళ్ళకు మైగా ఉత్పత్తి చేసిన ఏకైక సంస్థ

JAISONS/AC-380

Printed and published for Nageswara Rao Patates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gaddiyar Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

వాహనాలు ఉపయోగించే వికలాంగులకు సబ్సిడీ

హైదరాబాదు, సెప్టెంబరు 15: వికలాంగులైన మోటారు వాహనాల యజమానులు కొనుగోలుచేసే పెట్రోలు లేదా డీజల్ నికర ఖర్చులో యాభై శాతం తిరిగి వారికి చెల్లించే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే రెండు అశ్వికశక్తి అంతకు తక్కువగల వాహనాలకు నెలకు పది హేను లీటర్లు, రెండు అశ్వికశక్తికి ఎక్కువగల వాహనాలకు ఇరవై బదు లీటర్లకు లోబడి యీ చెల్లింపు జరుగుతుంది. ఈ మొత్తాలను రాబట్టుకోవడంలో ప్రయోజనపరులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యీ పథకాన్ని మరింత సరళం చేసింది. 1979 జూలై 1 వ తేదీనుంచి యీ సవరించబడిన పథకాన్ని అమలు జరుపుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం యీ పథకాన్ని మరింత సరళం చేసింది.

నివాసంనుంచి పనిచేసే కార్యాలయంవరకు, అక్కడినుంచి తిరిగి నివాసానికి వాహనాన్ని ఉపయోగించటానికిమాత్రమే యీ పెట్రోలు లేదా డీసెల్ కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వబడుతుంది. అన్ని విధాలైన వనరులనుంచి నెలకు ఒక వేయి రెండు వందల రూపాయల వరకు ఆదాయంగల వికలాంగులు యీ సబ్సిడీకి అర్హులవుతారు. ఇందుకు రుజువుగా ఆదాయం సర్టిఫికేటు జత చేయాలి.

స్వచ్ఛంద సంస్థనుంచిగానీ, రాష్ట్ర వనరులనుంచిగానీ ఇటువంటిరాకపోకల అలవెన్సును ఇదివరకే పొందే వికలాంగులు యీ సబ్సిడీకి అర్హులుకారు.

రోడ్డు పన్ను మినహాయింపు పొందిన వాహనాలు గలవారు గుర్తింపు సర్టిఫికెటు నిమిత్తం జిల్లా స్థాయిలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారికి, మెట్రోపాలిటన్ నగరాలలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరుకు, తాలూకా స్థాయిలో తహసిల్దారు లేదా ఆ స్థాయికి సమాన హోదాగల అధికారికి నిర్ణీత దరఖాస్తుపారంలో దరఖాస్తు చేయాలి.

గుర్తింపు సర్టిఫికెటు పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంచే రోడ్డు పన్ను మినహాయింపు పొందిన వాహనాలు గలవారు తాము వాడిన పెట్రోలు లేదా డీసెల్ కొనుగోలు ప్రాతిపదికగా త్రైమాసికంగా సబ్సిడీమొత్తాన్ని పొందవచ్చు. సంవత్సరంలో ప్రతి మూడు నెలలకాలం అంటే డిసెంబరు మాసాంతం వరకు, మార్చి మాసాంతం వరకు, జూన్ మాసాంతంవరకు, సెప్టెంబరు మాసాంతాలవరకు కొనుగోలు చేసిన మొత్తానికి వరసగా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెలలో జిల్లా స్థాయిలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి, మెట్రోపాలిటన్ నగరాలలో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు, తాలూకా స్థాయిలో తహశిల్దారు, దానికి సమానహోదాగల అధికారిద్వారా క్లెయిములను నిర్ణీతపారాలలో సాంఘిక సంక్షేమశాఖ, కేంద్ర ప్రభుత్వం, కొత్తఢిల్లీ—110001 కు పంపాలి.

అవనిగడ్డ సేవాశిబిరంలో పాడిపరిశ్రమ కేంద్రానికి ప్రారంభోత్సవంచేసి ప్రసంగిస్తున్న శ్రీ రాధాకృష్ణ. శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి ప్రభావతీదేవి, శ్రీ జె. బి. సింగు-యాభ్కో కార్యనిర్వహణాధికారిని చిత్రంలో చూడవచ్చును.

ఆంధ్రా బాంకు దోపిడీ చేసిన నేరస్థుల ఆచూకీకి కంప్యూటర్ సహాయం

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15: ఇక్కడ గత 8 న ఆంధ్రా బ్యాంకులో దోపిడీచేసిన నేరస్థులకోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

రాష్ట్రంలోని ఇతర జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లందరికి ఇందుకు సంబంధించిన పూర్తి వర్తమానం పంపించినట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాదులో వున్న నేరస్థులను గుర్తించే కంప్యూటర్ విభాగానికి కూడా ఈ వివరాలను పంపించారు. నేరాలు జరిగిన తీరును సమగ్రంగా వివరించే నివేదికలను ఆ కంప్యూటర్‌కు అందిస్తే అది ఆవిధమైన నేరాలలో నైపుణ్యం కలిగిన నేరస్థుల జాబితాలను అందిస్తుంది.

ఈ బ్యాంకు దోపిడీకి సంబంధించిన ఆధారాలు ఏమైనా దొరుకుతాయేమోనని పోలీసులు స్థానికంగా ఉన్న ఇద్దరు యువ నేరస్థులను నిర్బంధంలోకి తీసుకుని వారిని ప్రశ్నిస్తున్నారు.

తీరువాలు, ఆల్మేరాలు పగలగొట్టి దొంగతనాలు చేయడంలో ఆరితేరిన మరొక స్థానిక నేరస్థుడు బ్యాంకు దోపిడీ జరిగిన నాటినుంచి పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు చెప్పారు.

ఈ దోపిడీ జరిగిన తీరును బట్టి జ్యూపర్కుపురం, పెద్దాపురం దోపిడీముఠాలాంటి పెద్ద ముఠాలు ఈ దోపిడీ చేయలేదని, స్థానిక నేరస్థులే ఈ దోపిడీ చేసి వుండవచ్చని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

ఈ దోపిడీలో దొంగలు సాహసానికెత్తే పూనుకొన్నారు కానీ, దోపిడీకి కావలసిన సాధన సంపత్తితో వారు వచ్చినట్లు కనిపించడంలేదని పోలీసులు అనుమానిస్తున్నారు.

బ్యాంకును దోపిడీచేసిన దొంగలు స్ట్రాంగ్ రూమ్‌లో వున్న ఆరు ఆల్మేరాలలో రెండింటిని మాత్రమే బద్దలుకొట్టి తెరవగలిగారు. అందులో రు. 5 వేల రూపాయల నాణేలను నింపివున్న రెండు సంచులను తీసుకుని పారిపోయారు. (హి. స.)

అయస్కాంత క్షేత్రం లేకపోతే భూమిపై జీవం వుండేదికాదు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 అయస్కాంత క్షేత్రమే గనుక లేకపోతే భూమిమీద జీవం అనేదే వుండేది కాదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థలో పని చేసే శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ యు. ఆర్. రావు ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. భౌతిక శాస్త్ర విషయాలు తెలిపే పత్రిక 'ప్రమాణ'లో ఆయన ఈ సిద్ధాంతాన్ని వెల్లడించారు.

భూమియొక్క అయస్కాంత మండలం జీవం పరిణామాలకు గురి అవడంలో ముఖ్యమైన పాత్రను ధరించినదని ఆయన వ్రాశారు.

హోజోన్ పొర ఏర్పడటానికి ఈ అయస్కాంత క్షేత్రమే కారణమని, ఇదే గనుక లేకపోతే భూమిపై జీవమే వుండేది కాదని ఆయన తెలిపారు.

86 మందికి మేనేజిమెంట్‌లో శిక్షణ

హైదరాబాదు, సెప్టెంబరు 15

హైదరాబాద్‌లోని లఘు పరిశ్రమల సేవా సంస్థ ఆగస్టు 20 నుంచి 30 వరకూపదిరోజులపాటు మెటీరియల్ మేనేజిమెంట్‌లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల పీడ్కోలుఉత్సవాన్నిజరిపారు. విజయవంతంగా శిక్షణను పూర్తి చేసిన వారికి సంస్థ డైరెక్టర్ శ్రీ కె. సి. నారాయణన్ సర్టిఫికెట్లను అందచేశారు.

దక్షిణ మధ్య రైల్వే, తంతి—తపాలాశాఖ, ప్రాంతీయ పరిశోధనా లేబరేటరీ, డి. ఆర్. డి. ఎల్. పరిశ్రమలశాఖ, విధాని, ఇండో నిప్పన్, ఐ.డి.పి.ఎల్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ తదితర విభాగాలకు చెందిన 86 మంది ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సంస్థ అధ్యాపకులతోపాటు, భారత ప్రమాణాల సంస్థ, లఘు పరిశ్రమల విస్తరణ శిక్షణాసంస్థ, జాతీయ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ఉత్పాదక మండలి, వార్నర్ హిందూస్థాన్ తదితర సంస్థలకు చెందినవారు కూడా ఉపన్యాసాలు ఇచ్చారు.

లఘు పరిశ్రమల సేవా సంస్థకు చెందిన శ్రీ ఎస్. సూర్యప్రకాశరావు సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన కూడా ఉపన్యాసాలు ఇచ్చారు.

కంట్రోళు పూర్తిగా తొలగించే అవకాశం లేదు: వెంకట్రామన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 ఆర్థిక వ్యవస్థ పై ప్రభుత్వ నిర్బంధాలను కంట్రోళ్ళను పూర్తిగా సడలించే అవకాశం లేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ స్పష్టం చేశారు.

సంజయ్‌గాంధి స్మారకోపన్యాసాలలో మొదటి ఉపన్యాసం ఇస్తూ ఆయన నిర్బంధాలను కంట్రోళ్ళను సడలించడం ప్రభుత్వ ప్రణాళికలోని సామాజిక లక్ష్యాలకు విరుద్ధమైన ఆమోదయోగ్యం కాని చర్య అని తెల్పారు. ఈ ఉపన్యాసాలను అభివృద్ధి పరిశోధక బృందం వారు ఏర్పాటు చేశారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ, తదితర నాయకులు ఎన్నుకున్న మిశ్రమ ఆర్థికవ్యవస్థ సిద్ధాంతం, వ్యూహం సరైనదేనని చరిత్ర బుజువు చేసిందని శ్రీ వెంకట్రామన్ తెల్పారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఎన్నుకున్న రాజ్యాలు ఇప్పుడు కంట్రోళ్ళ విధిస్తున్నాయని, పూర్తిగా కేంద్ర ప్రణాళికలపై ఆధారపడిన దేశాలు కొన్ని నిర్బంధాలను సడలిస్తున్నాయని ఆయన చెప్పారు.

ప్రభుత్వం — వ్యాపార సంబంధాలు అనే అంశంపై ప్రసంగిస్తూ ఆయన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ యొక్క అవశ్యకతను వివరించారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ లేనిదే పదిక సౌకర్యాలను సమకూర్చినది ఇచేనని ఆయన చెప్పారు.

ప్రైవేటురంగం చాలావరకు వినియోగ వస్తువుల ఉత్పత్తికి పరిమితమై ఉన్నదని అందువల్ల ఫలితాలు త్వరగా రాబట్టడం సాధ్యమని, ప్రభుత్వరంగం పరిశ్రమల విషయంలో ఫలితాలు రావడానికి చాలాకాలం పడుతుందని, ఈ విషయాన్ని విమర్శకులు మరిచిపోతున్నారని ఆయన వివరించారు.

1980 బడ్జెట్‌లో ఇవ్వబడిన రాయితీలను వినియోగదారులకు అందించకుండా కృత్రిమ కొరతను సృష్టిస్తున్నందుకు మంత్రి ప్రైవేటు రంగాన్ని విమర్శించారు. ఈ పరిణామం ప్రభుత్వానికి అందోళన కలిగిస్తున్నదన్నారు.

ప్రైవేటురంగంలోని సంఘ వ్యతిరేక శక్తులను నిర్మూలించడానికి ప్రభుత్వం చట్టబద్ధమైన అధికారాలను చేపట్టగలదని ఆయన హెచ్చరించారు.

ప్రారంభంలో ఆయన శ్రీ సంజీయ్ గాంధి మరణం తీరని లోటన్నారు. ఆయన లక్ష్యాలు, ఆదర్శాలన్నీ ఆచరణలో పెట్టాలని ఉద్బోధించారు.

చిత్తూరు అల్లర్లపై న్యాయవిచారణకు విజ్ఞప్తి

చిత్తూరు, సెప్టెంబరు 15: అఖిల పక్ష కార్యాచరణ సంఘం తాలూకు ప్రతినిధివర్గం జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. సంపత్‌ను కలుసుకుని మంగళవారం ఆర్. టి. సి. కార్మికులకు, ఇతరులకు మధ్య జరిగిన సంఘర్షణలపై న్యాయవిచారణ జరిపించాలని, తదితర కోర్కెలను కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించింది. ప్రతినిధి వర్గానికి సంఘం కన్వీనరు శ్రీ గోవర్ధన్‌నాథ్ నాయకత్వం వహించారు.

ఆర్. టి. సి. అధికారులతో కలిసి వారి కోర్కెలను పరిశీలించడానికి కలెక్టరు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. శాంతి సామరస్యాలను కాపాడటంలో జిల్లా అధికారులకు సాయపడవలసిందిగా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు, బంగారుపాళెం తాలూకాల గుండా వెళ్లే బస్సులు తిప్పించి, అంతర్ రాష్ట్ర బస్సులతో సహా ఆర్. టి. సి. బస్సులన్నీ నేడు నడపడం ప్రారంభించినట్లు శ్రీ సంపత్ తెల్పారు. తిరుపతి— బెంగుళూరు బస్సు చిత్తూరు తగలకుండా వేరే మార్గంలో నడుపబడుతున్నట్లు ఆయన తెలియ జేశారు.





కాళి చిత్రంగురించి ప్రత్యేక రెడియో కార్యక్రమం.
18-9-80 రాత్రి గం. 9.30 నిలకు వివిధభారతిలో వినండి.

గర్భిణి మహాభంగం

కామారెడ్డి, సెప్టెంబర్ 15: గంభీరావుపేటకు చెందిన నాగలక్ష్మి అనే20 సంవత్సరాల గృహిణిని ఇద్దరు వ్యక్తులు ఒక పాడుబడిన ఇంటిలో నిర్బంధించి మానభంగం చేసినట్లు తెలిసింది.

ఆమె ఈ మేరకు పోలీసులకు గత 10 న ఫిర్యాదు చేయగా వారు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ గుర్తు తెలియని ఇద్దరువ్యక్తులు ఆమెపై అత్యాచారం జరిపినప్పుడు ఆమె రెండు నెలల గర్భిణి అని తెలిసింది. నిందితులు పరారీలో వున్నారు. (హి. స.)

మతకలహాలు నిరోధానికి శాంతి పరిరక్షణ దళం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: ఒక సమగ్ర శాంతి పరిరక్షక దళాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. మత కల్లోలాలను నిరోధించటాని కుద్దేశించబడిన ఈదళంలోకి చాల వరకు అల్పసంఖ్యాక, హరిజన, గిరిజన వర్గాలకు చెందిన వారిని రిక్రూట్ చేసుకుంటారు. ఈ దళానికి చెందిన మూడు బెటాలియన్‌లకు సిబ్బందిని రిక్రూట్ చేసుకోవటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో రిక్రూట్‌మెంట్ ప్రారంభమయింది కూడా.

కులమత, రాష్ట్రీయ తత్వాలకు అతీతమైన జాతీయ దృక్పథానికి లవుకీక స్వభావానికీ, ప్రతీకగా వుండేట్లు ఈ దళాన్ని తీర్చి దిద్దాలనీ, మత కల్లోలాలను ఎదుర్కొనటంలోనూ, ఈ కల్లోలాల్లో చిక్కుబడ్డ అమాయకుల రక్షణలోనూ ఈ దళాలకు ప్రత్యేక శిక్షణ యివ్వాలనీ, ప్రభుత్వం ఆదేశించింది. ఈ దళం క్షణాల మీద కల్లోలిత ప్రాంతాలకు విమానాలలో తరలించబడటానికి సైతం అనువైన సంచార దళంగారూపొందించబడగలదు. ఈదళాలకు మామూలూ ఆయుధాలేకాక వైద్య సహాయం అందజేయటానికి తగు పరికరాలు, సహాయ శిబిర నిర్మాణ పరికరాలు, అగ్నిమాపక పరికరాలు కూడా సమకూర్చబడుతాయి. కల్లోలత బాధితులకు అందజేయటానికి అవసరమైన దుస్తులు, పాత్రసామగ్రికూడా ఈదళాలకు సమకూరుస్తారు.

ఎగ్జిబిషన్‌లు అనగా?

పారిశ్రామిక పురోగతి ఉన్నప్పుడే పారిశ్రామికులు ప్రదర్శనలో పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించ గలుగుతారు. విచిత్రం పుకాపోయినా వాస్తవము ఏమిటంటే పారిశ్రామిక ప్రదర్శనలు కేవలం పరిశ్రమలకే పరిమితం కాదన్కోరలేదు. ఇతర సరుకులు ఆహార పదార్థాలు మొ: రంగాలలో అభివృద్ధిని గూడా ప్రజలలో చైతన్యం కలగేలాగున ఎగ్జిబిషన్‌లోగ ధూపించ వచ్చు.

ఈ విషయాన్ని ఇంకా వివరంగా పరిశీలించుదాము. ఒక ప్రదర్శనలో ఒక పుడు ఒగ క్రొత్త కారును ప్రదర్శించారు. ప్రదర్శన చూడడానికి వెళ్ళిన వారలు ఆ కారు ఇంజను మంచి చోటను పరిశీలించుచుండగా వారి భార్యలు ఆ కారు డిక్కీలో ఎంత సామాను పట్టుటలో పరిశీలించారు. దీని అర్థం ఏమిటి? వినోద కాలక్షేపాలు, తమ బందారాలు ఇతర ప్రదర్శనలు లేక పోతే ఆ ప్రదర్శనను ఎంతమంది చూస్తారు? అంటే ఎగ్జిబిషన్‌లో అన్ని భాగము వుండి సమావేశ స్థలిగా కూడా వుండాలని విజదమవుతుంది. అలా కాకుండా పారిశ్రామిక ప్రదర్శనలో వినోదాలు లేవనుకోండి. ఆ ప్రదర్శనను చూడటానికి ఎంతమంది ఇష్టపడతారు? పాడి పాడిగా ఇష్టపడుగా ఉంటే ఎగ్జిబిషన్‌కు ఎవరు రారు. అయితే నందు బిర్లలో వాడే పదదార అనలు నుండే పనిచేయకుండా నిరోధించేలాగా. అతిగా ఉండరాదు.

విజయవాడలో జరిగిన ఎగ్జిబిషనులో చిన్నతరహా పరిశ్రమల మందిరములో అయా పరిశ్రమలలో తయారయిన సరంజామా, వాటిని తయారు చేసే పరికరాలను, యంత్రాలను, ప్రదర్శించారు. బాగుపడినవి— అయితే వారి అయా సరంజామాను స్టాల్స్‌లో టాకు ధరకు అమ్మే ఏర్పాటు చేస్తే ఇంకా ఎక్కువ మంది ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంటుంది కదా! రానున్న పుష్కరం ఎగ్జిబిషన్‌లో నన్నా ఈ పద్ధతి పారిశ్రామికులు ప్రవేశపెడతారా?

అదే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మందిరాలలో కూడా అయా పరిశ్రమలలో ఉపయోగించే యంత్రాలను, సరంజామానూ చూపిస్తే ఆ ఎగ్జిబిషను ఎలా ఉంటుంది? ఇంతేకాదు. గ్రామ ప్రాంతాలకూ, కుటుంబీకులకూ ఉపయోగపడే పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకము, సరుకు నిల్వ చేసే చిన్న చిన్న పరిశ్రమల వంటి వాటికి ఉపయోగపడే సరంజామా కూడా ఎగ్జిబిషన్‌లో చూపించ వలసిన అవశ్యకత ఎంతయినా ఉన్నది. అయా అధునిక పరికరాలు లభించే ప్రదేశాలను కూడా స్టాల్సులో గైడ్లు ప్రేక్షకులకు వివరించడం ఎంతయినా అవసరం. సాధించిన అభివృద్ధి ప్రదర్శనకంటే ఈ దోరణి ఎక్కువ ప్రయోజనం ఉంటుందేమో!

అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొనే పారిశ్రామికులు వారి సరుకు అమ్ముకోవడానికి యత్నిస్తూ ఆ ప్రదర్శనలో పాల్గొన్న ఇతర దేశాలనుంచి వచ్చిన యంత్రాలను చూచి తమ యంత్రాలతో పోల్చుకొంటారు. వారి సాంకేతిక నైపుణ్యాలను అర్థంచేసికొనటానికి ప్రయత్నిస్తున్నారు. అలాంటి అవకాశాన్ని మన దేశంలో జరిగే ఎగ్జిబిషన్‌లో గ్రామీణులకు కూడా అర్థమయ్యేలాగు ఏర్పాటు చేయాలి. అప్పుడే అభివృద్ధిని పెంచి చూచుకొంటారు. ఇంకొక అంశము ఏమిటంటే ప్రభుత్వము ఏర్పాటు చేసే మందిరాలు ఏదేశంలోనూ సాధించిన అభివృద్ధి స్కూళ్లలో చెప్పే శైలిలో చెప్పటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వాటిని చూచే ప్రేక్షకులు తమ జీవిత స్థితిగతులను మెరుగు పరచుకొనేట్టువారిని ప్రోత్సహించడానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వడం అవసరం. ఇందుకు ఆధునిక సాంకేతిక నైపుణ్యం ఏ విధంగా దోహదపడగలదో అయా మందిరాలలో విశదం చేయాలి.

ఇక పుష్కరాల సందర్భములో ఏర్పాట్లు సంగతి ఎంతసేపటికీ మన దృష్టిలో కైవ చింతనా దృష్టిలో ఏర్పాట్లు జరుగుచున్నవి. వచ్చే ఏభయి లక్షల ప్రజానీకాన్ని కంట్రోల్ చేయడం ఎలాగ అన్న పద్ధతిలో జరుగుచున్నది. కాని ఏభయి లక్షల మందిని చైతన్య పరచటానికి, ఎడ్యుకేట్ చేయడానికి చక్కని అవకాశమని ఎవరూ ఆలోచించడం లేదు. ఇది పుష్కరం ఎగ్జిబిషనకు పెద్ద సమస్య. దీన్ని గురించి అధికారులూ, అనధికార ప్రముఖులందరూ ఆలోచించి తగు ఉపాయాలను రూపొందిస్తారని ఆశించవచ్చునా?

యాత్రకు వెళ్ళితే పాత్ర కొలవనే పాత దోరణి మార్పు చెంది, యాత్రకు వెళ్ళి కొత్త విషయాలు తెలుసుకున్నామనే భావము ప్రజలకు కలుగునట్లు చేయనవసరము లేదా?

ఈ రోడ్డు ఎక్కడికి పోతుందని ఒక అగంతకుడు అడిగితే, ఆ ప్రాంతీయుడు "నేను పుట్టినప్పటి నుండి యీ రోడ్డు ఇక్కడే వున్నది, ఎక్కడికీ పోలేదు" అని చెప్పాడట. ఇది చాలా పాత సామెత అయినా, ఇందులో మనం నేర్చుకోదగిన గుణపాఠం లేదా? క్రొత్త దోరణులూ, పైఖరులూ అవసరం కాదా?

—కె. సరస్వయ్య

అజ్మీర్-కాచిగూడా రైలు ప్రయాణీకుల దోపిడీ

ఇండోర్, సెప్టెంబరు 15 పశ్చిమరైల్వేరాష్ట్రం—ఇండోర్ డివిజన్‌లో నౌలాపూరా, ఫతేబాద్ స్టేషన్ల మధ్య అదివారం తెల్లవారుజామున అజ్మీర్—కాచిగూడా ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి జరిగింది. బందిపోట్లు ముఠా రు. 50 వేలు కిమ్మత్తు చేసే ప్రయాణికుల వస్తుసామగ్రిని దోచుకున్నది.

పోలీసుసూపరింటెండెంట్ (రైల్వే) శ్రీ బి. కె. సామా తక్షణం ఆస్థలానికి వెళ్ళారు. ఏడుగురు గౌతంపురా స్టేషనులో రైలు పెట్టెలో ప్రవేశించి గాలిలోకి ఒక తూటా కాల్చారని చెప్పారు. వారివద్ద నాటు రివాల్వర్లు, కత్తులు ఉన్నాయి. స్త్రీలు తితర ప్రయాణికుల వస్తువులను దోచుకుని వారు తర్వాతి స్టేషను ఫతేబాద్ సమీపిస్తూండగా రైలు మెల్లిగా నడుస్తున్నప్పుడు రైలుదిగి చీకట్లోకి ఎటో పారిపోయారు.

పోలీసులు అయిట్టుపక్కల ప్రాంతాలను గాలించి దెతుకుతున్నట్లు శ్రీసామా తెల్పారు.

అశ్లీలసినిమాలకు వ్యతిరేకంగా పోరాటం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 15: అశ్లీల చలన చిత్రాల నిర్మాణానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళన చేయాలని, కాకతి కళాసమితి నిర్ణయించింది. సమితి అధ్యక్షురాలు శ్రీమతి కె. అంజమ్మ అశ్లీలంగా వుండే పోస్టర్లు తొలగింపచేయడానికి తమ సంస్థ ఆధ్వర్యాన సినిమా హాళ్ళవద్ద పికెటింగ్ చేయాలని సంకల్పించినట్లు తెల్పారు. అశ్లీలాన్ని ప్రబోధించే చిత్రాలకు వ్యతిరేకంగా పూరోగింపులు జరుపగలమని ఆమె అన్నారు.

ధియేటర్లవారు అశ్లీలానికి ఎంతవరకు బాధ్యులని అడుగగా, అశ్లీలాన్ని చిత్రీకరించవద్దని నిర్మాతలకు, నటీనటులకు కూడా తమ సమితి విజ్ఞప్తి చేయగుందని శ్రీమతి అంజమ్మ వివరించారు.

సంతాప సభ

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15: మహబూబ్‌నగర్ సాహితి మిత్రుల ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఇక్కడ సుప్రసిద్ధ రచయిత శ్రీ కొడవటిగంటి కుటుంబరావు సంతాప సభ జరిగింది.

సభలో ప్రధాన వక్త జిల్లా సెషన్సు జడ్జి, ప్రముఖ రచయిత శ్రీ బి. నర్సింగరావు స్థానిక ఉపాధ్యాయుడు శ్రీ సి. రామ్మోహన్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు ప్రసంగించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కే. రామారావు మాట్లాడుతూ కొడవటిగంటి వ్యాసాలను, కథలను, రచనలను సంపుటాలుగా తీసుకురావాలని కోరారు. (హి. స.)

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసన దినం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 15: నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు లభించకపోవడంపట్ల సెప్టెంబరు 16 వ తేదీన హైదరాబాదులో నిరసనదినం పాటించవలసిందిగా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఏర్పాటైన సంఘం పిలుపు ఇచ్చింది.

ఈ సంఘం ఈ నెల 9 వ తేదీన ఇక్కడ సమావేశమై ప్రభుత్వ విధానాల పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని నిర్ణయించినట్లు సంఘం కన్వీనర్ శ్రీ కె. శ్రీధర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసి, అవి సరసమైన ధరలకు దొరికేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, కిరోసిన్‌పై కంట్రోల్‌ను వెంటనే ఉపసంహరించుకొని, అది విరివిగా లభించేలా చూడాలని ఈ సంఘం కోరుతోంది.

పౌర సరఫరాల సంస్థ ద్వారా పంచదారను బహిరంగంగా కిలో రు. 6 లకు అమ్మడాన్ని ఈ సంఘం ఖండిస్తూ, ఈ విధానం బ్లాక్ మార్కెట్‌ను చట్టబద్ధం చేయడమే కాగలదని అంటూ, పంచదారను అన్ని చోట్ల కిలో రు. 2.85 వంతున అమ్మించాలని ఈ సంఘం కోరింది.

ధరల పెరుగుదలను అదుపు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోందనీ, అలాంటప్పుడు రోడ్ రవాణా సంస్థ చార్జీల పెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సంఘం డిమాండ్ చేసింది.

స్కాలర్‌షిప్‌లదరఖాస్తులకు గడువు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 15: 1980—81 ఆర్థిక సంవత్సరంలో జాతీయ రుణాలకు సంబంధించిన ఉపకార వేతనాల (నేషనల్ లోన్ స్కాలర్‌షిప్స్) బహూకరించేందుకు ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో దరఖాస్తులు అందుకొనే చివరి తేదీని ఆగస్టు 31 నుండి సెప్టెంబరు 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

గుర్తింపబడిన లైబ్రరీ సైన్సు సంస్థలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 15: లైబ్రరీ సైన్సులో సర్టిఫికేటుకోర్సులను నిర్వహించేందుకు హైదరాబాదులోని వివేకవర్ధిని కళాశాలలోని లైబ్రరీ సైన్సు సంస్థ విజయవాడ పడమటలోని స్కూల్ ఆఫ్ లైబ్రరీసైన్సు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడినట్లు ప్రజా గ్రంథాలయాల డైరెక్టర్ ఒక ప్రకటనలో విశదపరిచారు.

పై రెండు సంస్థల చేజారీ చేయబడిన సర్టిఫికేట్లు మాత్రమే జిల్లా గ్రంథాలయ సంస్థలు, ప్రభుత్వ గ్రంథాలయాలలో నియామకాలకు చెల్లుతాయని ఆయన వివరించారు.